142. [(*)] ప్రజలలోని కొందరు మూఢ జనులు ఇలా అంటారు: "వీరిని (ముస్లింలను) ఇంత వరకు వీరు అనుసరిస్తూ వచ్చిన, ఖిల్లా నుండి త్రిప్పింది ఏమిటీ?"[95] వారితో ఇలా అను: "తూర్పు మరియు పడమరలు అల్లాహ్‌కే చెందినవి. ఆయన తాను కోరిన వారికి రుజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు."

143. మరియు మీరు ప్రజలకు సాక్షులుగా ఉండటానికి మరియు సందేశహరుడు (ము'హమ్మద్) మీకు సాక్షిగా ఉండటానికి,[96] మేము మిమ్మల్ని ఒక మధ్యస్థ (ఉత్తమ మరియు న్యాయశీలమైన) సమాజంగా చేశాము. మరియు ఎవరు సందేశహరుణ్ణి అనుసరిస్తారో మరియు ఎవరు తమ మడమల మీద వెనుదిరిగి పోతారో అనేది పరిశీలించడానికి, నీవు పూర్వం అనుసరించే *ఖిబ్లా* (*బైతుల్ - మఖ్దిస్*)ను, *ఖిబ్లాగా* చేసి ఉన్నాము. మరియు ఇది వాస్తవానికి అల్లాహ్ మార్గదర్శకత్వం చూపిన వారికి తప్ప, ఇతరులకు భారమైనది. మరియు అల్లాహ్ మీ

سَيَقُوْلُ السُّفَهَآءُ مِنَ النَّاسِ مَا
وَلّٰىهُمْ عَنْ قِبْلَتِهِمُ الَّتِيْ كَانُوْا
عَلَيْهَا ؕ قُلْ لِّلّٰهِ الْمَشْرِقُ
وَالْمَغْرِبُ ؕ يَهْدِيْ مَنْ يَّشَآءُ اِلٰى
صِرَاطٍ مُّسْتَقِيْمٍ (142)

وَكَذٰلِكَ جَعَلْنٰكُمْ اُمَّةً وَّسَطًا
لِّتَكُوْنُوْا شُهَدَآءَ عَلَى النَّاسِ
وَيَكُوْنَ الرَّسُوْلُ عَلَيْكُمْ
شَهِيْدًا ؕ وَمَا جَعَلْنَا الْقِبْلَةَ الَّتِيْ
كُنْتَ عَلَيْهَآ اِلَّا لِنَعْلَمَ مَنْ يَّتَّبِعُ
الرَّسُوْلَ مِمَّنْ يَّنْقَلِبُ عَلٰى عَقِبَيْهِ ؕ
وَاِنْ كَانَتْ لَكَبِيْرَةً اِلَّا عَلَى الَّذِيْنَ
هَدَى اللّٰهُ ؕ وَمَا كَانَ اللّٰهُ لِيُضِيْعَ
اِيْمَانَكُمْ ؕ اِنَّ اللّٰهَ بِالنَّاسِ
لَرَءُوْفٌ رَّحِيْمٌ (143)

---

95) మహా ప్రవక్త ('స'అ.స.) మదీనహ్ కు వలస పోయిన తరువాత **16,17 నెలలు** *బైతుల్-మఖ్దిస్* వైపునకు ముఖం చేసి *నమా'జ్* చేసేవారు. కాని అతని ('స'అ.స.) కోరిక *కా'అబహ్* (మక్కహ్) వైపుకు మాత్రమే ముఖం చేసి *నమా'జ్* చేయాలని ఉండేది. **ఇదే ఇబ్రాహీమ్** ('అ.స.) యొక్క **ఖిబ్లా** కూడాను. మహా ప్రవక్త ('స'అ.స.) దీనికై ఎన్నోసార్లు అల్లాహ్ (సు.త.)ను ప్రార్థించారు. చివరకు అల్లాహుత'ఆలా *ఖిబ్లాను* మార్చుమని మహా ప్రవక్త ('స'అ.స.)కు ఆజ్ఞ ఇచ్చాడు. అప్పుడు అవిశ్వాసులు ఈ విధంగా అన్నారు.

96) చూడండి, 22:78 మరియు 'స. బు'ఖారీ, పుస్తకం 6, 'హదీస్' నం.14. **మధ్యస్థ** సమాజం అంటే, ఇస్లాంకు ముందున్న మతస్థులలో కొందరు ఆత్మశుద్ధిని వదలి దేహాన్నే పోషించు కుంటూ పశుప్రాయులై ఉండేవారు. వారు యూదులు మొదలైన వారు. మరి కొందరు దేహాన్ని హింసించుకుంటూ అనేక బాధలుపడి, సంసారాన్ని వదలి అడవులలో నివసిస్తూ ఆత్మశుద్ధిని గురించి కృషిచేసేవారు. ఈ రెండు మార్గాలకు మధ్య ఇహ-పరాలను, దేహాన్ని ఆత్మశుద్ధిని అనుసరించే వారు శ్రేష్ఠులు. ఇదే ఇస్లాం బోధన, ఉత్తమమైన మధ్యస్థ మార్గము.

విశ్వాసాన్ని (*బైతుల్-మఖ్దిస్* వైపునకు చేసిన *నమా'జులను*) ఎన్నడూ వృథా చేయడు.[97] నిశ్చయంగా, అల్లాహ్ ప్రజల పట్ల కనికరుడు, అపార కరుణాప్రదాత.

قَدْ نَرٰى تَقَلُّبَ وَجْهِكَ فِى السَّمَآءِ ۚ فَلَنُوَلِّيَنَّكَ قِبْلَةً تَرْضٰهَا ۖ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ؕ وَحَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ شَطْرَهٗ ؕ وَاِنَّ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ لَيَعْلَمُوْنَ اَنَّهُ الْحَقُّ مِنْ رَّبِّهِمْ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا يَعْمَلُوْنَ ﴿144﴾

144. (ఓ ప్రవక్తా!) వాస్తవానికి మేము, నీవు పలుమార్లు నీ ముఖాన్ని ఆకాశం వైపునకు ఎత్తడం చూశాము. కావున మేము నిన్ను నీవు కోరే *ఖిబ్లా* వైపునకు త్రిప్పుతాము. కావున, నీవు *మస్జిద్ అల్ -'హరామ్* వైపునకు నీ ముఖాన్ని త్రిప్పుకో! ఇకపై మీరంతా ఎక్కడున్నా సరే (*నమా'జ్* చేసేటప్పుడు), మీ ముఖాలను ఆ వైపునకే త్రిప్పుకోండి. మరియు నిశ్చయంగా, గ్రంథం గల వారికి ఇది తమ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యమని బాగా తెలుసు.[98] మరియు అల్లాహ్ వారి కర్మల గురించి నిర్లక్ష్యంగా లేడు.

وَلَئِنْ اَتَيْتَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ بِكُلِّ اٰيَةٍ مَّا تَبِعُوْا قِبْلَتَكَ ۚ وَمَآ اَنْتَ بِتَابِعٍ قِبْلَتَهُمْ ۚ وَمَا بَعْضُهُمْ بِتَابِعٍ قِبْلَةَ بَعْضٍ ؕ وَلَئِنِ اتَّبَعْتَ اَهْوَآءَهُمْ مِّنْۢ بَعْدِ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ اِنَّكَ اِذًا لَّمِنَ الظّٰلِمِيْنَ ﴿145﴾

145. మరియు నీవు గ్రంథ ప్రజలకు ఎన్ని సూచనలు (*ఆయాత్*) చూపినా, వారు నీ ఖిబ్లాను అనుసరించరు. మరియు నీవు కూడా వారి *ఖిబ్లాను* అనుసరించలేవు. మరియు వారిలో ఒక వర్గం వారు, మరొక వర్గం వారి *ఖిబ్లాను* అనుసరించరు.[99] మరియు నీవు ఈ జ్ఞానం పొందిన తరువాత కూడా వారి మనోవాంఛలను అనుసరిస్తే! నిశ్చయంగా, నీవు దుర్మార్గులలో చేరిన వాడవవుతావు.

---

97) ఇక్కడ దీని అర్థం: ఇంతవరకు ము'హమ్మద్ ('స'అ.స.) మరియు అతని అనుచరులు (ర'ది. 'అన్హుమ్) బైతుల్ మఖ్దిస్ వైపునకు ముఖం చేసి, చేసిన నమా'జులు వ్యర్థం కావు. వాటి ప్రతిఫలం పూర్తిగా ఇవ్వబడుతుంది.

98) పూర్వగ్రంథాలలో *మక్కహ్* లోని *క'అబహ్* యే చివరిప్రవక్త('స'అ.స.) యొక్క *ఖిబ్లా* కాగల దని పేర్కొన బడింది. వారికిది తెలిసి కూడా అసూయవల్ల వారిలా ముస్లింలతో వాదులాడారు.

99) యూదుల *ఖిబ్లా*, *బైతుల్ మఖ్దిస్‌కు* **పడమర** దిక్కులో ఉన్న 'బండ' మరియు క్రైస్తవుల *ఖిబ్లా*, *బైతుల్ మఖ్దిస్‌కు* **తూర్పు** దిక్కులో ఉంది. చూడండి, 2:115, 142, 177.

الَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَعْرِفُوْنَهٗ كَمَا يَعْرِفُوْنَ اَبْنَآءَهُمْ ؕ وَاِنَّ فَرِيْقًا مِّنْهُمْ لَيَكْتُمُوْنَ الْحَقَّ وَهُمْ يَعْلَمُوْنَ ﴿146﴾

146. మేము గ్రంథాన్ని ప్రసాదించిన వారు తమ కుమారులను ఏవిధంగా గుర్తిస్తారో ఇతనిని (ము'హమ్మద్‌ను) కూడా ఆవిధంగా గుర్తిస్తారు. మరియు వాస్తవానికి వారిలోని ఒక వర్గం వారు తెలిసి కూడా సత్యాన్ని దాస్తున్నారు.[100]

اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ﴿147﴾

147. (నిస్సందేహంగా!) ఇది నీ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యం. కావున నీవు సందేహించేవారిలో ఏ మాత్రం చేరకు!

وَلِكُلٍّ وِّجْهَةٌ هُوَ مُوَلِّيْهَا فَاسْتَبِقُوا الْخَيْرٰتِ ؕ اَيْنَ مَا تَكُوْنُوْا يَاْتِ بِكُمُ اللّٰهُ جَمِيْعًا ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿148﴾

148. మరియు ప్రతి ఒక (సంఘం) ఒక దిశ వైపునకు ముఖం త్రిప్పుతుంది.[101] కావున మీరు మంచి పనులు చేయటానికి త్వరపడండి. మీరెక్కడున్నా సరే, అల్లాహ్ మీ అందరినీ (తీర్పుదినం నాడు తన సన్నిధిలోకి) రప్పిస్తాడు. నిశ్చయంగా! అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు (అధికారం కలవాడు).

وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ؕ وَاِنَّهٗ لَلْحَقُّ مِنْ رَّبِّكَ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿149﴾

149. మరియు నీవు ఎక్కడి నుంచి బయలుదేరినా (ప్రయాణం చేసినా) సరే! నీ ముఖాన్ని (*నమా'జ్‌లో*) *మస్జిద్ అల్ -'హరామ్* వైపునకే త్రిప్పుకో. మరియు నిశ్చయంగా ఇది నీ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యం. మరియు అల్లాహ్ మీ కర్మల పట్ల నిర్లక్ష్యంగా లేడు.

وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ؕ وَحَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ شَطْرَهٗ ۙ

150. మరియు నీవు ఎక్కడి నుంచి బయలుదేరినా (ప్రయాణం చేసినా) సరే! నీ ముఖాన్ని (*నమా'జ్‌లో*) *మస్జిద్ అల్ -'హరామ్* వైపునకే త్రిప్పుకో. మరియు మీరెక్కడున్నా సరే, మీ ముఖాలను దాని వైపునకే త్రిప్పుకోండి. మీకు వ్యతిరేకంగా

---

100) మక్కహ్ లోని *కా'అబహ్*, ఇబ్రాహీమ్ ('అ.స.) యొక్క *ఖిబ్లాగా* ఉండేది. చూ. 61:6.

101) చూడండి, 5:48. అల్లాహుత'ఆలా మానవులకు మంచి-చెడులను సూచించి, వాటి వ్యత్యాసాన్ని చూపి, వాటి ఫలితాలను కూడా స్పష్టం చేశాడు. కావున ప్రతివాడు తాను ఎన్నుకున్న మార్గానికి బాధ్యత వహించి దానికి తగిన ఫలితాన్ని అనుభవిస్తాడు. వారికి ఎలాంటి అన్యాయం జరగదు.

لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ عَلَيْكُمْ
حُجَّةٌ ۙ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ ۗ
فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِيْ ۗ وَلِاُتِمَّ
نِعْمَتِيْ عَلَيْكُمْ وَلَعَلَّكُمْ
تَهْتَدُوْنَ ﴿١٥٠﴾ ۙ

ప్రజలకు ఎటువంటి వాదన ఉండకుండా ఉండటం కొరకు. కాని వారిలో దుర్మార్గులైన వారు (ఎలాంటి పరిస్థితుల్లోనూ ఊరుకోరు) అందుకని వారికి భయపడకండి, నాకే భయపడండి! మరియు ఈ విధంగా నేను మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేయటానికి. మరియు ఈ విధంగా మీరు మార్గదర్శకత్వం పొందటానికి!

كَمَآ اَرْسَلْنَا فِيْكُمْ رَسُوْلًا
مِّنْكُمْ يَتْلُوْا عَلَيْكُمْ اٰيٰتِنَا
وَيُزَكِّيْكُمْ وَيُعَلِّمُكُمُ الْكِتٰبَ
وَالْحِكْمَةَ وَيُعَلِّمُكُمْ مَّا لَمْ
تَكُوْنُوْا تَعْلَمُوْنَ ﴿١٥١﴾ ۛ

151. అదే విధంగా మేము మీ వారిలో నుండియే, ఒక ప్రవక్తను మీ వద్దకు పంపాము. అతను మా సూచనలను (*ఆయాత్ లను*) మీ ఎదుట చదివి వినిపిస్తున్నాడు మరియు మిమ్మల్ని సంస్కరిస్తున్నాడు మరియు మీకు గ్రంథాన్ని మరియు వివేకాన్ని బోధిస్తున్నాడు మరియు మీకు తెలియని విషయాలను మీకు నేర్పిస్తున్నాడు.

فَاذْكُرُوْنِيْٓ اَذْكُرْكُمْ وَاشْكُرُوْا لِيْ
وَلَا تَكْفُرُوْنِ ﴿١٥٢﴾

152. కావున మీరు నన్నే (అల్లాహ్ నే) స్మరించండి, నేను కూడా మిమ్మల్ని జ్ఞాపకం ఉంచుకుంటాను. మరియు నాకు కృతజ్ఞులై ఉండండి మరియు నాకు కృతఘ్నులు కాకండి.[102]

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَعِيْنُوْا
بِالصَّبْرِ وَالصَّلٰوةِ ۭ اِنَّ اللّٰهَ مَعَ
الصّٰبِرِيْنَ ﴿١٥٣﴾

153. ఓ విశ్వాసులారా! సహనం మరియు *నమా'జ్* ద్వారా సహాయం అర్థించండి. నిశ్చయంగా అల్లాహ్ సహనం గలవారితో ఉంటాడు. [103]

وَلَا تَقُوْلُوْا لِمَنْ يُّقْتَلُ فِيْ سَبِيْلِ
اللّٰهِ اَمْوَاتٌ ۭ بَلْ اَحْيَاۗءٌ وَّلٰكِنْ لَّا
تَشْعُرُوْنَ ﴿١٥٤﴾

154. మరియు అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని 'మృతులు,' అనకండి! [104] వాస్తవానికి వారు సజీవులు. కాని మీరది గ్రహించజాలరు.

---

102) చూ. 14:7. 'స.బు'ఖారీ, పుస్తకం 8, 'హదీస్' నం. 415; పుస్తకం 9, 'హదీస్' నం. 502.

103) మంచి విశ్వాసి సంతోషం కలిగినపుడు అల్లాహుత'ఆలాకు కృతజ్ఞుడై ఉంటాడు మరియు బాధలో ఉన్నప్పుడు సహనం వహిస్తాడు. ('స'హీ'హ్ ముస్లిం, 'హ. నం. 2999).

104) అల్లాహ్ (సు.త.) మార్గంలో పోరాడి చంపబడిన అమరవీరులు మృతులు కారు. వారు అల్లాహ్ (సు.త.) సన్నిధిలో సజీవులుగా ఉంటారు. చూడండి, 3:169.

155. మరియు నిశ్చయంగా మేము, మిమ్మల్ని భయాందోళనలతో, ఆకలి-దప్పులతో, ధన-ప్రాణ, ఫలాల నష్టాలతో పరీక్షిస్తాము. మరియు (ఇలాంటి పరిస్థితుల్లో) సహనముతో ఉండే వారికి శుభవార్త నివ్వు.

وَلَنَبۡلُوَنَّكُمۡ بِشَيۡءٍ مِّنَ الۡخَوۡفِ وَالۡجُوۡعِ وَنَقۡصٍ مِّنَ الۡاَمۡوَالِ وَالۡاَنۡفُسِ وَالثَّمَرٰتِ ؕ وَبَشِّرِ الصّٰبِرِيۡنَ ﴿۱۵۵﴾

156. ఎవరైతే ఏదైనా ఆపద కలిగినప్పుడు: "నిశ్చయంగా, మేము అల్లాహ్‌కే చెందిన వారము మరియు మేము ఆయన వైపునకే మరలిపోతాము." అని అంటారో!

الَّذِيۡنَ اِذَآ اَصَابَتۡهُمۡ مُّصِيۡبَةٌ ۙ قَالُوۡٓا اِنَّا لِلّٰهِ وَاِنَّآ اِلَيۡهِ رٰجِعُوۡنَ ﴿۱۵۶﴾ؕ

157. అలాంటి వారికి వారి ప్రభువు నుండి అనుగ్రహాలు[105] మరియు కారుణ్యము ఉంటాయి. మరియు వారే సన్మార్గం పొందినవారు.[106] **(1/8)**

اُولٰٓـئِكَ عَلَيۡهِمۡ صَلَوٰتٌ مِّنۡ رَّبِّهِمۡ وَرَحۡمَةٌ ۚ وَاُولٰٓـئِكَ هُمُ الۡمُهۡتَدُوۡنَ ﴿۱۵۷﴾

158. * నిశ్చయంగా, *'సఫా* మరియు *మర్వా*లు అల్లాహ్ చిహ్నాల్లోనివి.[107] కావున

اِنَّ الصَّفَا وَالۡمَرۡوَةَ مِنۡ شَعَآئِرِ اللّٰهِ ۚ فَمَنۡ حَجَّ الۡبَيۡتَ اَوِ اعۡتَمَرَ

---

105) *'సలవాతున్:* అంటే blessings, benedictions, అనుగ్రహాలు, ఆశీర్వాదాలు, దీవెనలు, వరాలు మరియు శుభాకాంక్షలు అనే అర్థాలున్నాయి.

106) నష్టం కలిగినపుడు:"*ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజి'ఊన్.*" మరియు, "*అల్లా హుమ్మ ఆజుర్నీ ఫీ ము'సీబతీ, వఅ'ఖ్లిఫ్‌లీ ఖైరమ్మి న్హా.*" చదవాలి, ('స. ముస్లిం, 'హ. నం. 918).

107) *'సఫా-మర్వా*లు *మక్కహ్* లో *క'అబహ్* కు కొంత దూరంలో ఉన్న చిన్న గుట్టలు. *'హజ్జ్* లేక *'ఉమ్రా* చేసేవారు *క'అబహ్* చుట్టు 7 ప్రదక్షిణలు (*'తవాఫ్*) చేసిన తరువాత *'సఫా-మర్వా* గుట్టల మధ్య 7 సార్లు పచార్లు (*స'యీ*) చేయాలి. ఇది తప్పనిసరి (*వాజిబ్*). ఇబ్రాహీమ్ ('అ.స.) భార్య – ఇస్మా'యీల్ ('అ.స.) యొక్క తల్లి – అయిన సయ్యిదా 'హాజర్, ఇస్మా'యీల్ ('అ.స.)ను *క'అబహ్* దగ్గర పరుండబెట్టి, నీటికొరకు ఈ రెండు గుట్టల మధ్య పరుగెత్తుతూ, తన కుమారుణ్ణి ఈ గుట్టలెక్కి చూసేది. అదే కార్యాన్ని అల్లాహ్ (సు.త.) ముస్లింలకు *'హజ్జ్* లేక *'ఉమ్రా* చేసేటప్పుడు, ఆచరించమని ఆజ్ఞాపించాడు. ఇవే కాకుండా *'హజ్జ్* చేసే వారి కొరకు ఇతర ఆచారాలు అంటే బలి (*ఖుర్బానీ*) ఇవ్వటం, మీనాలోని మూడు *జమరాత్*ల మీద ప్రతి దానిపై ఏడేసి కంకర రాళ్ళు రువ్వటం, మొదలైనవి ఉన్నాయి. సయ్యిదా 'హాజర్ యొక్క ప్రార్థనను అంగీకరించి అల్లాహ్ (సు.త.) ఇస్మా'యీల్ (అ.స.) కాళ్ళ దగ్గర *'జమ్'జమ్* నీటి బుగ్గను పుట్టించాడు. అందులో ఈ నాటి వరకు నీళ్ళు పుష్కలంగా ఉన్నాయి. *బైతుల్లాహ్*ను సందర్శించే వారు ఈ నీటిని త్రాగి, అల్లాహుత'ఆలాకు కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఇంకా అక్కడ తమ కోరికల పూర్తికై,

فَلَا جُنَاحَ عَلَيْهِ اَنْ يَّطَّوَّفَ بِهِمَا ؕ وَمَنْ تَطَوَّعَ خَيْرًا ۙ فَاِنَّ اللّٰهَ شَاكِرٌ عَلِيْمٌ ﴿۱۵۸﴾

ఎవడు (క'అబహ్) గృహానికి 'హజ్జ్ లేక 'ఉమ్రా కొరకు వెళతాడో [108] అతడు ఈ రెంటి మధ్య పచార్లు (స'యీ) చేస్తే, అతనిపై ఎట్టి దోషం లేదు. మరియు ఎవడైనా సంతోషంతో మంచి చేస్తే, నిశ్చయంగా, అల్లాహ్ ఆదరించే వాడు, [109] సర్వజ్ఞుడు.

اِنَّ الَّذِيْنَ يَكْتُمُوْنَ مَآ اَنْزَلْنَا مِنَ الْبَيِّنٰتِ وَالْهُدٰى مِنْۢ بَعْدِ مَا بَيَّنّٰهُ لِلنَّاسِ فِى الْكِتٰبِ ۙ اُولٰٓئِكَ يَلْعَنُهُمُ اللّٰهُ وَيَلْعَنُهُمُ اللّٰعِنُوْنَ ﴿۱۵۹﴾

159. నిశ్చయంగా, ఎవరైతే మేము అవతరింపజేసిన స్పష్టమైన బోధనలను, మార్గదర్శకత్వాలను – ప్రజల కొరకు దివ్య గ్రంథంలో స్పష్టపరచిన పిదప కూడా – దాచుతారో! వారిని అల్లాహ్ తప్పక శపిస్తాడు (బహిష్కరిస్తాడు). మరియు శపించగలవారు కూడా వారిని శపిస్తారు. [110]

పాపవిమోచనక్కై, ఉత్తమ ప్రతిఫలాలకై అల్లాహ్ (సు.త.)ను ప్రార్థిస్తారు.

108) **'హజ్జ్** అంటే *జిల్-హజ్జ్* నెలలో 8-13 తేదీల వరకు *క'అబహ్*, *మినా*, *'అరఫాత్* మరియు *ము'జ్దలిఫాలను* సందర్శించటం.

'ఉమ్రా అంటే ఈ తేదీలలో కాక ఇతర కాలంలో ఎప్పుడైనా *క'అబహ్* ను దర్శించటం. (చూడండి, 14:37). *'ఉమ్రా* చేయదలచుకున్న వారు: *'హరమ్* సరిహద్దు బయటి నుండి (*మీఖాత్* బయట ఉండేవారు *మీఖాత్* నుండి) *'ఉమ్రా* దీక్ష (*నియ్యత్*)తో, *ఇ'హ్రామ్* ధరించి, *క'అబహ్* చుట్టు 7 ప్రదక్షిణలు చేసి, తరువాత *'సఫా-మర్వా*ల మధ్య 7 సార్లు పచార్లు చేసి, ఆ తరువాత శిరోముండనం చేయించుకొని, *ఇ'హ్రామ్* విడుస్తారు. *మీఖాత్* మరియు *'హరమ్* సరిహద్దులను మహా ప్రవక్త ('స'అ.స.) సూచించారు.

109) *షాకిరున్*, **అష్-షకూరు (36):** ***The Appreciative*, ప్రతిఫలమిచ్చేవాడు, కృతజ్ఞతలను ఆమోదించేవాడు**. One who approves or Rewards or Forgives much or largely, అంగీకరించే, ఆదరించే, విలువనిచ్చే వాడు. తన దాసుల మంచి కార్యాలకు అమితంగా ప్రతిఫలమిచ్చేవాడు. యోగ్యతను గుర్తించే, పరిగణించేవాడు. **అష్-షకూరు**కు చూడండి, 4:147. ఇది అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

110) ఇబ్నె 'అబ్బాస్ (ర'ది.'అ.) కథనం: ఈ *ఆయత్*లో - *తౌరాత్* గ్రంథంలో దైవప్రవక్త ('స'అ.స.) గురించి వచ్చిన స్పష్టమైన సూచనలను యూదులు మరియు క్రైస్తవులు దాచిన విషయం గురించి చెప్పబడింది. (అబూ-దావూ'ద్, మరియు సునన్ తిర్మిజీ', 'హదీస్' నం. 651).

إِلَّا الَّذِينَ تَابُوا وَأَصْلَحُوا وَبَيَّنُوا فَأُولَٰئِكَ أَتُوبُ عَلَيْهِمْ ۚ وَأَنَا التَّوَّابُ الرَّحِيمُ ﴿١٦٠﴾

160. కాని ఎవరైతే పశ్చాత్తాపపడతారో మరియు తమ నడవడికను సంస్కరించు కుంటారో మరియు సత్యాన్ని వెల్లడిస్తారో, అలాంటి వారి పశ్చాత్తాపాన్ని నేను స్వీకరిస్తాను. మరియు నేను మాత్రమే పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాడను, [111] అపార కరుణాప్రదాతను.

إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ أُولَٰئِكَ عَلَيْهِمْ لَعْنَةُ اللَّهِ وَالْمَلَائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ ﴿١٦١﴾

161. నిశ్చయంగా, ఎవరైతే సత్య-తిరస్కారులై, సత్య-తిరస్కార స్థితిలో మరణిస్తారో, అలాంటి వారిపై అల్లాహ్ దైవదూతలు మరియు సర్వ మానవుల యొక్క శాపముంటుంది.

خَالِدِينَ فِيهَا ۖ لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ يُنْظَرُونَ ﴿١٦٢﴾

162. అందులో (ఆ శాపగ్రస్త స్థితిలోనే నరకంలో) వారు శాశ్వతంగా ఉంటారు. వారి శిక్షను తగ్గించటం కానీ మరియు వారికి మళ్ళీ వ్యవధి ఇవ్వటం కానీ జరుగదు.

وَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ ﴿١٦٣﴾

163. మరియు మీ ఆరాధ్యదైవం, కేవలం ఆ ఏకైక దైవం [112] (అల్లాహ్) మాత్రమే. ఆయన తప్ప మరొక ఆరాధ్య దైవం లేడు, అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత.

إِنَّ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ وَالْفُلْكِ الَّتِي تَجْرِي فِي الْبَحْرِ بِمَا يَنْفَعُ النَّاسَ وَمَا أَنْزَلَ اللَّهُ مِنَ السَّمَاءِ مِنْ مَاءٍ فَأَحْيَا بِهِ الْأَرْضَ بَعْدَ مَوْتِهَا وَبَثَّ فِيهَا مِنْ كُلِّ دَابَّةٍ

164. నిశ్చయంగా భూమ్యాకాశాల సృష్టిలోనూ, రేయింబవళ్ళ మార్పులోనూ, ప్రజలకు ఉపయోగకరమైన వాటిని తీసుకొని, సముద్రంలో పయనించే ఓడలలోనూ మరియు అల్లాహ్ ఆకాశం నుండి వర్షాన్ని కురిపించి దాని ద్వారా నిర్జీవమైన భూమికి ప్రాణం పోసి, అందులో వివిధ రకాల జీవరాసులను వర్ధిల్లజేయటంలోనూ, మరియు వాయువులు

---

111) **అత్-తవ్వాబు (80):** ***The Oft-Returning***. తన దాసుని **పశ్చాత్తాపాన్ని స్వీకరించే, అంగీకరించే వాడు**, కటాక్షించే, మన్నించేవాడు. ఇది అల్లాహ్ (సు.త.) అత్యుత్తమపేర్లలో ఒకటి.

112) **అల్-వా'హిద్ (67): *The One,* ఏకైకుడు,** అద్వితీయుడు. The Sole. ఒకే ఒక్కడు, చూడండి, 2:133, 12:39.

وَّتَصۡرِيۡفِ الرِّيٰحِ وَالسَّحَابِ الۡمُسَخَّرِ بَيۡنَ السَّمَآءِ وَالۡاَرۡضِ لَاٰيٰتٍ لِّقَوۡمٍ يَّعۡقِلُوۡنَ ﴿١٦٤﴾

మరియు మేఘాలు, భూమ్యాకాశాల మధ్య నియమబద్ధంగా చేసే సంచారాల మార్పుల లోనూ, బుద్ధిమంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి. [113]

وَمِنَ النَّاسِ مَنۡ يَّتَّخِذُ مِنۡ دُوۡنِ اللّٰهِ اَنۡدَادًا يُّحِبُّوۡنَهُمۡ كَحُبِّ اللّٰهِ ‌ؕ وَالَّذِيۡنَ اٰمَنُوۡٓا اَشَدُّ حُبًّا لِّلّٰهِ ‌ؕ وَلَوۡ يَرَى الَّذِيۡنَ ظَلَمُوۡٓا اِذۡ يَرَوۡنَ الۡعَذَابَ ۙ اَنَّ الۡقُوَّةَ لِلّٰهِ جَمِيۡعًا ۙ وَّاَنَّ اللّٰهَ شَدِيۡدُ الۡعَذَابِ ﴿١٦٥﴾

165. అయినా ఈ మానవులలో కొందరు ఇతరులను, అల్లాహ్‌కు సాటిగా కల్పించుకుని, అల్లాహ్ ను ప్రేమించవలసిన విధంగా వారిని ప్రేమిస్తారు. కాని విశ్వాసులు అందరికంటే అత్యధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు. మరియు ఈ దుర్మార్గం చేస్తున్నవారు ప్రత్యక్షంగా చూడగలిగితే! ఆ శిక్షను చూసినప్పుడు, వారు నిశ్చయంగా, సర్వశక్తి కేవలం అల్లాహ్‌కే చెందుతుంది మరియు నిశ్చయంగా, అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడు, (అని తెలుసుకునే వారు). [114]

اِذۡ تَبَرَّاَ الَّذِيۡنَ اتُّبِعُوۡا مِنَ الَّذِيۡنَ اتَّبَعُوۡا وَرَاَوُا الۡعَذَابَ وَتَقَطَّعَتۡ بِهِمُ الۡاَسۡبَابُ ﴿١٦٦﴾

166. అప్పుడు (ఆ రోజు) వారు (ఆ సాటిగా కల్పించబడిన వారు) తమను అనుసరించిన వారితో తమకు ఎలాంటి సంబంధం లేదంటారు. మరియు వారంతా తమ శిక్షను చూసుకుంటారు. మరియు వారి మధ్య ఉన్న సంబంధ భాంధవ్యాలన్నీ తెగిపోతాయి.

---

113) ఈ *ఆయత్‌లో* అల్లాహ్ (సు.త.) సృష్టించి, నడిపిస్తున్న ప్రకృతి నియమాలను గురించి వివరించడమైనది. (i) భూమ్యాకాశాల సృష్టి, (ii) రాత్రిం-బవళ్ళు ఒకదాని తరువాత ఒకటి రావటం మరియు వాటి కాలాలలో హెచ్చు తగ్గులు, (iii) సముద్రాలలో నావలు ఎంతో భారాన్ని తీసుకొని పయనించటం, (iv) వర్షం కురిసి జీవంలేని భూమికి జీవమివ్వటం, (v) వివిధ రకాల జీవరాసుల సృష్టి, (vi) చల్లని, వెచ్చని వివిధ దిక్కుల నుండి వీచే గాలి, (vii) అల్లాహుత'ఆలా తాను కోరినచోట వర్షం కురిపించటానికి, తనకు నియమబద్ధులుగా సృష్టించిన మేఘాలు; వీటన్నింటిలో బుద్ధిమంతులకు ఎన్నో సూచనలున్నాయి. ఈ కార్యాలలో ఆయనకు మరెవ్వరూ భాగస్వాములు లేరనేది కూడా వ్యక్తమౌతోంది. ఎందుకంటే ఎవరైనా ఆయనకు భాగస్వాములుంటే ఈ సృష్టిలో అల్లకల్లోలం చెలరేగి ఉండేది.

114) చూడండి, 39:45, 29:65, 17:67 మరియు 'స. బు'ఖారీ, పుస్తకం 6, 'హదీస్' నంబరు. 24.

وَقَالَ الَّذِيْنَ اتَّبَعُوْا لَوْ اَنَّ لَنَا كَرَّةً فَنَتَبَرَّاَ مِنْهُمْ كَمَا تَبَرَّءُوْا مِنَّا ؕ كَذٰلِكَ يُرِيْهِمُ اللّٰهُ اَعْمَالَهُمْ حَسَرٰتٍ عَلَيْهِمْ ؕ وَمَا هُمْ بِخٰرِجِيْنَ مِنَ النَّارِ ﴿167﴾

167. మరియు ఆ అనుసరించిన వారు అంటారు: "మాకు ప్రపంచ జీవితంలోకి మళ్ళీ తిరిగిపోయే అవకాశం లభిస్తే – వీరు ఈ రోజు మమ్మల్ని త్యజించినట్లు – మేము కూడా వీరిని త్యజిస్తాము!" ఈ విధంగా (ప్రపంచంలో) వారు చేసిన కర్మలను అల్లాహ్ వారికి చూపించినప్పుడు, అది వారికి ఎంతో బాధాకరంగా ఉంటుంది. కాని వారు నరకాగ్ని నుండి బయటపడలేరు.

يٰۤاَيُّهَا النَّاسُ كُلُوْا مِمَّا فِى الْاَرْضِ حَلٰلًا طَيِّبًا ۖ وَّلَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ﴿168﴾

168. ఓ ప్రజలారా! భూమిలో నున్న ధర్మ సమ్మతమైన పరిశుద్ధమైనవాటినే తినండి. మరియు *షై'తాన్* అడుగు జాడలను అనుసరించకండి. నిశ్చయంగా వాడు మీకు బహిరంగ శత్రువు.

اِنَّمَا يَاْمُرُكُمْ بِالسُّوْۤءِ وَالْفَحْشَآءِ وَاَنْ تَقُوْلُوْا عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿169﴾

169. నిశ్చయంగా, వాడు (*షై'తాన్*) మిమ్మల్ని దుష్కార్యాలు మరియు అశ్లీలమైన పనులు చేయటానికి మరియు అల్లాహ్‌ను గురించి మీకు తెలియని మాటలు పలుకటానికి ఆదేశిస్తుంటాడు.

وَاِذَا قِيْلَ لَهُمُ اتَّبِعُوْا مَاۤ اَنْزَلَ اللّٰهُ قَالُوْا بَلْ نَتَّبِعُ مَاۤ اَلْفَيْنَا عَلَيْهِ اٰبَآءَنَا ؕ اَوَلَوْ كَانَ اٰبَآؤُهُمْ لَا يَعْقِلُوْنَ شَيْـًٔا وَّلَا يَهْتَدُوْنَ ﴿170﴾

170. మరియు వారితో: "అల్లాహ్ అవతరింపజేసిన వాటిని (ఆదేశాలను) అనుసరించండి!" అని అన్నప్పుడు. వారు: "అలా కాదు, మేము మా తండ్రి-తాతలు అవలంబిస్తుండగా మేము చూస్తూ వచ్చిన పద్ధతినే అనుసరిస్తాము." అని సమాధాన మిస్తారు. ఏమీ? వారి తండ్రి-తాతలు ఎలాంటి జ్ఞానంలేని వారైనప్పటికీ మరియు సన్మార్గం పొందని వారు అయినప్పటికీ (వీరు, వారినే అనుసరిస్తారా)?

وَمَثَلُ الَّذِيْنَ كَفَرُوْا كَمَثَلِ الَّذِىْ يَنْعِقُ بِمَا لَا يَسْمَعُ اِلَّا دُعَآءً وَّنِدَآءً ؕ صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَعْقِلُوْنَ ﴿171﴾

171. మరియు సత్య-తిరస్కారుల ఉపమానం, వాటి (ఆ పశువుల) వలే ఉంది; అవి అతడి (కాపరి) అరుపులూ, కేకలు వింటాయి. (కానీ ఆలోచించ లేవు), వారు చెవిటివారు, మూగవారు మరియు గ్రుడ్డి వారు, కాబట్టి

వారు ఏమీ అర్థం చేసుకో లేరు![115]

172. ఓ విశ్వాసులారా! మీరు నిజంగానే కేవలం ఆయననే (అల్లాహ్ నే) ఆరాధించేవారు అయితే; మేము మీకు జీవనోపాధిగా ఇచ్చిన పరిశుద్ధమైన (ధర్మ సమ్మతమైన) వస్తువులనే తినండి మరియు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపండి. [116]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُلُوا۟ مِن طَيِّبَٰتِ مَا رَزَقْنَٰكُمْ وَٱشْكُرُوا۟ لِلَّهِ إِن كُنتُمْ إِيَّاهُ تَعْبُدُونَ ﴿١٧٢﴾

173. నిశ్చయంగా, ఆయన మీ కొరకు **చచ్చిన జంతువు, రక్తం, పంది మాంసం** మరియు అల్లాహ్ తప్ప ఇతరుల పేర *జ'బహ్* చేయబడిన (సమర్పించబడిన) దానిని (తినటాన్ని) నిషేధించి ఉన్నాడు. [117] కాని ఎవరైనా గత్యంతరం లేక, దుర్నీతితో కాకుండా, హద్దు మీరకుండా (తిన్నట్లైతే) అట్టి వానిపై ఎలాంటి దోషంలేదు! [118] నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, [119] అపార కరుణాప్రదాత.

إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ ٱلْمَيْتَةَ وَٱلدَّمَ وَلَحْمَ ٱلْخِنزِيرِ وَمَآ أُهِلَّ بِهِۦ لِغَيْرِ ٱللَّهِ ۖ فَمَنِ ٱضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَلَآ إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ ٱللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٧٣﴾

---

115) అంటే ఈ సత్య-తిరస్కారులు, సత్యధర్మం యొక్క పిలుపు విన్నా దానిని అర్థం చేసుకోలేక పోతున్నారు. ఏవిధంగానైతే పశువులు – వాటి కాపరియొక్క కేకలను – అర్థం చేసుకోలేవో!

116) 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం 1, 'హదీస్' నం. 49.

117) ఈ *'హరాం* చేయబడిన విషయాలు ఇంకా **మూడు చోట్లలో** పేర్కొనబడ్డాయి. చూడండి, 5:3, 6:145, 16:115.

118) ఈ నాలుగు గాక *'హదీస్'* లో *'హరామ్* గా పేర్కొనబడినవి ఇవి: (i) గోళ్ళతో వేటాడి చంపే మృగాలు, (ii) తమ గోళ్ళతో వేటాడే పక్షులు, (iii) గాడిద, కుక్క మొదలైనవి. ఇంకా వివరా లకు చూడండి, 5:3. *'హదీస్'* లో మరణించిన చేప *'హలాల్* గా పరిగణించబడింది. అల్లాహ్ (సు.త.) తప్ప, ఇతరులను సంతృప్తి పరచటానికి వారి పేరుతో ఒక పశువును *జ'బ'హ్* చేయటం – *జ'బ'హ్* చేసేటప్పుడు అల్లాహ్ (సు.త.) పేరు తీసుకున్నా – వారి సంకల్పం (*నియ్యత్*) అల్లాహ్ (సు.త.) కాక, ప్రత్యేకమైన వేరే ఇతరుణ్ణి సంతోషింపజేయ టానికైతే, అలాంటి దానిని తినటం కూడా *'హరామ్.* అంతేగాక అల్లాహ్‌యేతరులకు అర్పించబడినది. (*నజ'ర్, నియా'జ్, చడావా* చేసింది) ఏదైనా తినటం కూడా *'హరామ్.* (*'స'హీ'హ్ అల్-జామె, అస్స'గీర్ వ జ్యాదతహు,* **అల్‌బాని** పు. 2, పే. 1024).

119) **అల్-'గఫూరు (35):** ***The Forgiver***, **క్షమించేవాడు.** Most Forgiving, పాపాలను ఎక్కువగా క్షమించేవాడు. **అల్-'గఫ్ఫారు (15)**: ***The Oft-Forgiving,*** **క్షమాశీలుడు.** చూడండి, 20:82. *అల్ -'గఫ్ఫారు* మరియు *అల్-'గఫూరు* అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు, చూడండి, 40:3. **అల్-'గాఫిర్:** క్షమాగుణ పరిపూర్ణుడు.

174. నిశ్చయంగా, అల్లాహ్ గ్రంథంలో అవతరింపజేసిన సందేశాలను – దాచేవారు, వాటిని కొద్దిపాటి ధరకు అమ్ముకునేవారు – అలాంటి వారందరు తమ కడుపులను కేవలం అగ్నితో నింపుకుంటున్నారు మరియు అల్లాహ్ ప్రళయ (తీర్పు) దినమున వారితో మాట్లాడడు మరియు వారిని శుద్ధపరచడు మరియు వారికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

إِنَّ الَّذِينَ يَكْتُمُونَ مَا أَنزَلَ اللَّهُ
مِنَ الْكِتَٰبِ وَيَشْتَرُونَ بِهِۦ ثَمَنًا
قَلِيلًا ۙ أُو۟لَٰٓئِكَ مَا يَأْكُلُونَ فِى
بُطُونِهِمْ إِلَّا النَّارَ وَلَا يُكَلِّمُهُمُ
اللَّهُ يَوْمَ الْقِيَٰمَةِ وَلَا يُزَكِّيهِمْ ۖ
وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٧٤﴾

175. ఇలాంటి వారే సన్మార్గానికి బదులుగా అపమార్గాన్ని మరియు క్షమాపణకు బదులుగా శిక్షను కొనుక్కున్నవారు. ఎంత సహనముంది వీరికి, నరకాగ్నిని భరించటానికి!

أُو۟لَٰٓئِكَ الَّذِينَ اشْتَرَوُا۟ الضَّلَٰلَةَ
بِالْهُدَىٰ وَالْعَذَابَ بِالْمَغْفِرَةِ ۚ فَمَآ
أَصْبَرَهُمْ عَلَى النَّارِ ﴿١٧٥﴾

176. ఇదంతా ఎందుకంటే! నిశ్చయంగా, అల్లాహ్ ఈ గ్రంథాన్ని సత్యంతో అవతరింపజేశాడు. మరియు నిశ్చయంగా ఈ గ్రంథం (ఖుర్ఆన్) గురించి భిన్నాభిప్రాయాలు గలవారు, *సదూర విరోధంలో ఉన్నారు!* [120]
(1/4)

ذَٰلِكَ بِأَنَّ اللَّهَ نَزَّلَ الْكِتَٰبَ
بِالْحَقِّ ۗ وَإِنَّ الَّذِينَ اخْتَلَفُوا۟ فِى
الْكِتَٰبِ لَفِى شِقَاقٍۭ بَعِيدٍ ﴿١٧٦﴾

177. * సత్కార్యం [121] అంటే మీరు మీ ముఖాలను తూర్పు దిక్కునకో, లేక పడమర దిక్కునకో చేయటం కాదు;[122] కాని సత్కార్యం అంటే అల్లాహ్ ను, అంతిమ దినాన్ని, దైవదూతలను, దివ్యగ్రంథాన్ని మరియు ప్రవక్తలను హృదయ పూర్వకంగా

لَّيْسَ الْبِرَّ أَن تُوَلُّوا۟ وُجُوهَكُمْ
قِبَلَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَلَٰكِنَّ
الْبِرَّ مَنْ ءَامَنَ بِاللَّهِ وَالْيَوْمِ الْءَاخِرِ
وَالْمَلَٰٓئِكَةِ وَالْكِتَٰبِ وَالنَّبِيِّۦنَ ۚ وَءَاتَى

---

120) *వంకర అక్షరాలలో* ఉన్నదాని తాత్పర్యం ఈ విధంగా కూడా ఇవ్వబడింది: "*తమ విరోధంలో సత్యం నుండి చాలా దూరం వెళ్ళిపోయారు.*"

121) *అల్-బిర్రు:* Piety, to act well, virtue, అంటే ధర్మ ఆచరణ, ధర్మ నిష్ఠాపరత, భక్తి, దైవభక్తి, నీతిపరత, సదాచరణ, విశ్వాసము, పుణ్యం అనే అర్థాలున్నాయి.

122) చూడండి, *అల్-బఖరహ్* 2:145, వ్యాఖ్యానం-99. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, అల్లాహ్ (సు.త.) ఆదేశాన్ని శిరసావహించి, విశ్వాసులందరూ, వారు ప్రపంచంలో ఎక్కడున్నా, ఎల్లప్పుడూ ఒకే ఒక్క *ఖిబ్లా* (*కా'అబహ్*) అయిన మక్కహ్ ముకర్రమహ్ వైపునకు మాత్రమే అభిముఖులై *నమా'జ్* చేయాలి.

విశ్వసించడం; మరియు ధనంపై ప్రేమ కలిగి ఉండి కూడా, దానిని బంధువుల కొరకు అనాథుల కొరకు, యాచించని పేదల [123] కొరకు, బాటసారుల కొరకు, యాచకుల కొరకు మరియు బానిసలను [124] విడిపించడానికి వ్యయపరచడం. మరియు *నమా'జ్*ను స్థాపించడం, *'జకాత్* ఇవ్వడం మరియు వాగ్దానం చేసినప్పుడు తమ వాగ్దానాన్ని పూర్తిచేయడం. మరియు దురవస్థలో మరియు ఆపత్కాలాలలో మరియు యుద్ధ సమయాలలో స్థైర్యం కలిగి ఉండటం. ఇలాంటి వారే సత్యవంతులు మరియు ఇలాంటివారే దైవభీతి గలవారు.

الْمَالَ عَلٰى حُبِّهٖ ذَوِى الْقُرْبٰى
وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنَ وَابْنَ
السَّبِيْلِۙ وَالسَّآئِلِيْنَ وَفِى الرِّقَابِۚ
وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَۚ
وَالْمُوْفُوْنَ بِعَهْدِهِمْ اِذَا عٰهَدُوْاۚ
وَالصّٰبِرِيْنَ فِى الْبَاْسَآءِ وَالضَّرَّآءِ
وَحِيْنَ الْبَاْسِؕ اُولٰٓئِكَ الَّذِيْنَ
صَدَقُوْاؕ وَاُولٰٓئِكَ هُمُ الْمُتَّقُوْنَ ﴿١٧٧﴾

178. ఓ విశ్వాసులారా! హతుల విషయంలో మీ కొరకు న్యాయప్రతీకారం (*ఖి'సా'స్*) నిర్ణయించబడింది. స్వతంత్రునికి బదులుగా స్వతంత్రుణ్ణి, బానిసకు బదులుగా బానిసను, స్త్రీకి బదులుగా స్త్రీని (వధించాలి). [125] ఒకవేళ హతుని సోదరుడు (కుటుంబీకులు) హంతకుణ్ణి కనికరించదలిస్తే, న్యాయసమ్మతంగా రక్తశుల్క నిర్ణయం

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ
الْقِصَاصُ فِى الْقَتْلٰىؕ اَلْحُرُّ بِالْحُرِّ
وَالْعَبْدُ بِالْعَبْدِ وَالْاُنْثٰى بِالْاُنْثٰىؕ
فَمَنْ عُفِىَ لَهٗ مِنْ اَخِيْهِ شَىْءٌ
فَاتِّبَاعٌۢ بِالْمَعْرُوْفِ وَاَدَآءٌ اِلَيْهِ
بِاِحْسَانٍؕ ذٰلِكَ تَخْفِيْفٌ مِّنْ

---

123) *మసాకీన్, మిస్కీన్* (ఏ.వ.): ఆదాయం ఉన్నా అది వారి నిత్యావసరాలకు సరిపోని, ఆగత్యపరులు. ఇలాంటి వారు తమ ఆత్మాభిమానం వల్ల యాచించటానికి ఇష్టపడరు.
ఫుఖరా, ఫఖీర్ (ఏ.వ.): ఏమీ ఆదాయం లేక గత్యంతరం లేక భిక్షమడిగే వారు.

124) ఖుర్ఆన్ అవతరింపజేయబడే కాలంలో బానిసత్వం, బానిసలను కొనటం, అమ్మటం ఎంతో ఎక్కువగా ఉండేది. ఇస్లాం ధర్మం యొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటి ఇలాంటి బానిసత్వాన్ని రూపుమాపటం. కేవలం యుద్ధ ఖైదీలను మాత్రమే ఇస్లాం చట్టప్రకారం బానిసలుగా ఉంచుకోవచ్చు. చూడండి, 8:67. ఖుర్ఆన్‌లో బానిసలను విడిపించటం పుణ్య కార్యమని ఎన్నో చోట్లలో పేర్కొనబడింది. చూడండి, 4:92, 5:89, 58:3.

125) ఇది ఇస్లాంకు ముందు అరబ్బులలో ఉన్న దురాచారాన్ని ఖండిస్తోంది. వారు ఒక మగ హంతకునికి బదులుగా – అతని కుటుంబంలో అనేక మంది మగవారిని, ఒక స్త్రీ హంతకురాలికి బదులుగా ఆమె కుటుంబంలోని పురుషుణ్ణి, లేక ఒక బానిస హంతకునికి బదులుగా ఒక స్వతంత్ర పురుషుణ్ణి – హత్యచేసేవారు.

رَّبِّكُمْ وَرَحْمَةٌ ؕ فَمَنِ اعْتَدٰى
بَعْدَ ذٰلِكَ فَلَهٗ عَذَابٌ اَلِيْمٌ ﴿۱۷۸﴾

జరగాలి.[126] హంతకుడు రక్త ధనాన్ని, ఉత్తమ రీతిలో అతనికి చెల్లించాలి. ఇది మీ ప్రభువు తరఫు నుండి మీకు లభించే సౌకర్యం, కారుణ్యం. దీని తర్వాత కూడా ఈ హద్దులను అతిక్రమించే వానికి బాధాకరమైన శిక్ష ఉంటుంది.

وَلَكُمْ فِى الْقِصَاصِ حَيٰوةٌ يّٰۤاُولِى
الْاَلْبَابِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿۱۷۹﴾

179. ఓ బుద్ధిమంతులారా! న్యాయ ప్రతీకారం (ఖి'సా'స్)లో మీ కొరకు జీవనం ఉంది. తద్వారా మీరు దైవభీతి గలవారు అవుతారు.[127]

كُتِبَ عَلَيْكُمْ اِذَا حَضَرَ
اَحَدَكُمُ الْمَوْتُ اِنْ تَرَكَ خَيْرَا ۖۚ
الْوَصِيَّةُ لِلْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ
بِالْمَعْرُوْفِ ۚ حَقًّا عَلَى الْمُتَّقِيْنَ ﴿۱۸۰﴾

180. మీలో ఎవరికైనా మరణం ఆసన్నమైనప్పుడు అతడు, ఆస్తిపాస్తులు గలవాడైతే, అతడు తన తల్లి-దండ్రుల కొరకు మరియు సమీప బంధువుల కొరకు ధర్మసమ్మతమైన మరణ శాసనం (వీలునామా) వ్రాయాలి.[128] ఇది దైవభీతి గలవారి విద్యుక్త ధర్మం.

---

126) చూడండి, 55:60.

127) హత్య చేయగోరే వానికి మొదటి నుంచే వాడు కూడా మరణ శిక్షకు గురిఅయ్యే శాసన ముందని తెలిస్తే! వాడు ఎన్నడూ హత్యకు పూనుకోడు. ఈ విధమైన న్యాయ ప్రతీకారం వల్ల రాజ్యంలో శాంతి సుఖాలు వర్ధిల్లుతాయి. ఉదా: ఇప్పుడు స'ఊదీ 'అరేబియాలో ఉన్న స్థితి.

128) ఆస్తుల పంపక విషయానికై చూడండి, 4:11-12, ఈ *ఆయత్* వాటికంటే ముందు అవతరింపజేయబడింది. వీలునామా కేవలం 1/3 భాగపు ఆస్తికొరకు మాత్రమే చేయవచ్చు. 2/3 భాగపు ఆస్తి మృతుని ప్రథమ శ్రేణి బంధువుల (వారసుల) హక్కు. ఆస్తికి హక్కుదారులైన ప్రథమ శ్రేణి బంధువులు (వారసులు) వీలునామాకు హక్కుదారులు కారు. ఈ 1/3 భాగాన్ని ఆస్తిపరుడు తన వీలునామాలో ఆస్తికి హక్కుదారులు కానటువంటి దూర బంధువులకు, స్నేహితులకు లేక ధర్మ కార్యాలకు ఇవ్వవచ్చు. 1/3 భాగంకంటే ఎక్కువ భాగానికి వీలునామా వ్రాయటం ధర్మసమ్మతం కాదు. ('స. బు'ఖారీ, *కితాబుల్ ఫరాయ'ద్, బాబ్ మీరాస్' అల్- బనాత్*). ఆస్తి తక్కువ ఉంటే – కేవలం పేరు ప్రతిష్ఠల కొరకు – హక్కుదారులను పేదరికంలో వదలి, ధర్మకార్యాలకు లేక హక్కులేని వారి కొరకు – 1/3 భాగానికి కూడా – వీలునామా వ్రాయటం సమ్మతించదగినది కాదు. ఒక విశ్వాసి - ఒక అవిశ్వాసి, ఉభయులూ ఒకరికొకరు వారసులు కాలేరు. కాని వీలునామా (*వ'సియ్యత్*) ద్వారా వారికి ధన సహాయం చేయవచ్చు.

181. ఇక దానిని (వీలునామాను) విన్నవారు, తరువాత ఒకవేళ దానిని మార్చితే, దాని పాపమంతా నిశ్చయంగా, ఆ మార్చిన వారిపైననే ఉంటుంది. నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు. [129]

فَمَنْۢ بَدَّلَهٗ بَعْدَ مَا سَمِعَهٗ فَاِنَّمَآ
اِثْمُهٗ عَلَى الَّذِيْنَ يُبَدِّلُوْنَهٗ ؕ اِنَّ اللّٰهَ
سَمِيْعٌ عَلِيْمٌ ؕ﴿181﴾

182. కాని వీలునామా చేసిన వ్యక్తి పక్షపాతమో, లేక అన్యాయమో చేశాడనే భయం ఎవనికైనా ఉంటే అతడు ఈ వ్యవహారంతో సంబంధమున్న వారందరి మధ్య రాజీ కుదిరిస్తే అందులో ఎలాంటి దోషం లేదు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

فَمَنْ خَافَ مِنْ مُّوْصٍ جَنَفًا اَوْ
اِثْمًا فَاَصْلَحَ بَيْنَهُمْ فَلَآ اِثْمَ
عَلَيْهِ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿182﴾

183. ఓ విశ్వాసులారా! **ఉపవాసాలు** మీపై విధిగా నిర్ణయించబడ్డాయి [130] – ఏ విధంగానైతే మీ పూర్వీకులపై విధిగా నిర్ణయించబడినవో – దీనివల్ల మీరు దైవభీతిపరులై ఉంటారని!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ
عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى
الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ
تَتَّقُوْنَ ۙ﴿183﴾

184. అదీ లెక్కించదగిన కొన్ని రోజులు మాత్రమే. అయితే మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులై ఉంటే, లేక ప్రయాణంలో ఉంటే, వేరే దినాలలో (ఆ ఉపవాసాలు) పూర్తి చేయాలి. దాని స్తోమత ఉన్నవారు పరిహారంగా, ఒక పేదవానికి భోజనం పెట్టాలి. [131] కాని ఎవరైనా సహృదయంతో

اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ
مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ
فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ
يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ مِسْكِيْنٍ ؕ

---

129) *సమీ'ఉన్-అలీమ్:* సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు. చూడండి, 2:127.

130) **అ'స్-'సౌమ్:** ఉపవాసం అంటే, మానుకోవటం. ప్రాతః కాలం నుండి సూర్యాస్తమయం వరకు ఏమీ తినకుండా త్రాగకుండా మరియు భార్యలతో రతిక్రీడలు జరపకుండా ఉండటమే గాక, తమ పంచేంద్రియాలను, చూపులను, నాలుకలను, చెవులను, ఆలోచనలను మరియు చేష్టలను మొదలైన వాటిని కూడా అదుపులో ఉంచుకొని చెడుకు దూరంగా ఉండటం.

131) అతి వృద్ధులు, దీర్ఘ వ్యాధితో పీడితులైనవారు, గర్భవతులైన స్త్రీలు, బిడ్డలకు పాలిచ్చే స్త్రీలు మొదలైనవారు - ఉపవాసముండటం వారికి అతి కష్టతరమైతే - పరిహారంగా ప్రతిరోజూ ఒక పేద వానికి భోజనం పెట్టాలి. కాని గర్భవతులైన స్త్రీలు, పిల్లలకు పాలిచ్చే స్త్రీలు మరియు కొద్ది కాలానికి మాత్రమే వ్యాధిగ్రస్తులైన వారు మాత్రం విడిచిన

فَمَنۡ تَطَوَّعَ خَيۡرًا فَهُوَ خَيۡرٌ لَّهٗ ؕ وَاَنۡ تَصُوۡمُوۡا خَيۡرٌ لَّـكُمۡ اِنۡ كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ﴿۱۸۴﴾

شَهۡرُ رَمَضَانَ الَّذِىۡٓ اُنۡزِلَ فِيۡهِ الۡقُرۡاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الۡهُدٰى وَالۡفُرۡقَانِ‌ۚ فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ فَلۡيَـصُمۡهُ ‌ؕ وَمَنۡ كَانَ مَرِيۡضًا اَوۡ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنۡ اَيَّامٍ اُخَرَ‌ؕ يُرِيۡدُ اللّٰهُ بِکُمُ الۡيُسۡرَ وَلَا يُرِيۡدُ بِکُمُ الۡعُسۡرَ وَلِتُکۡمِلُوا الۡعِدَّةَ وَلِتُکَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰٮکُمۡ وَلَعَلَّکُمۡ تَشۡكُرُوۡنَ ﴿۱۸۵﴾

ఇంకా ఎక్కువ పుణ్యం చేయదలిస్తే, అది అతనికి ఇంకా మేలును చేకూర్చుతుంది. మీరు తెలుసుకో గలిగితే, ఉపవాసం ఉండటమే, మీకు ఎంతో ఉత్తమమైనది.

185. రమ'దాన్ నెల! అందులో దివ్య ఖుర్ఆన్ మానవులకు మార్గదర్శకత్వంగా, అవతరింపజేయబడింది![132] మరియు అందులో సన్మార్గం చూపే మరియు సత్యా-సత్యాలను వేర్పరచే, స్పష్టమైన ఉపదేశాలున్నాయి. కావున మీలో ఆ నెలను పొందిన వ్యక్తి ఆ నెలంతా (విధిగా) ఉపవాస ముండాలి. కాని వ్యాధిగ్రస్తుడైన వాడు, లేక ప్రయాణంలో ఉన్నవాడు, (ఆ ఉపవాసాలను) వేరే దినాలలో పూర్తిచేయాలి. అల్లాహ్ మీకు సౌలభ్యం చేయగోరుతున్నాడే కానీ, మిమ్మల్ని కష్టపెట్ట దలచుకోలేదు. ఇది మీరు ఉపవాస దినాల సంఖ్యను పూర్తి చేయ గలగటానికి మరియు మీకు సన్మార్గం చూపినందుకు, మీరు అల్లాహ్ మహనీయతను (ఘనతను) కొనియాడ

ఉపవాసాలను తరువాత పూర్తి చేసుకోవాలి.

132) ఖుర్ఆన్, *లైలతుల్ ఖద్ర్*‌లో, **లౌ'హె మ'హ్ఫూ''జ్** నుండి ఈ ప్రపంచపు ఆకాశం మీద దింపబడింది. అక్కడ **బైతుల్-ఇ'జ్జత్** లో పెట్టబడింది. అక్కడి నుంచి **23** సంవత్సరాలలో క్రమక్రమంగా అవసరాన్ని బట్టి, మహా ప్రవక్త ము'హమ్మద్('స'అ.స.)పై అవతరింపజేయబడింది, (ఇబ్నె-కసీ'ర్). మొట్టమొదటి *వ'హీ*, *'హిరా* గుహలో *రమ'దాన్* నెలలో అవతరింపజేయ బడింది. మరియు దైవప్రవక్త ('స'అ.స.), తమ మరణానికి ముందు *రమ'దాన్* నెలలోనే ఖుర్ఆన్‌ను *జిబ్రీల్* ('అ.స.) సమక్షంలో, రెండుసార్లు పూర్తిగా చదివి వినిపించారు. మరియు దైవప్రవక్త ('స'అ.స.), అదే *రమ'దాన్* నెలలో 23, 25, 27 రాత్రులలో, *స'హాబీ*లకు, *తరావీ'హ్ నమా'జ్* (*ఖియామ్ అల్లైల్*) కూడా *జమా'అత్*‌తో చేయించారు. ('స. తిర్మిజీ', 'స. ఇబ్నె-మాజా, అల్బానీ ప్రమాణీకం). ఆ *తరావీ'హ్ నమా'జ్* ఎనిమిది **(8)** *రక'అతులు*, *వి'త్ర్*‌తో పాటు పదకొండు **(11)** *రక'అతులు*, అని జాబిర్ (ర'ది. 'అ.) మరియు సయ్యిదా 'ఆయిషహ్ (ర. 'అన్హా)ల, ఉల్లేఖనాలు (*రివాయాతులు*) ఉన్నాయి. ('స. బు'ఖారీ).

టానికి మరియు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి!

وَإِذَا سَأَلَكَ عِبَادِي عَنِّي فَإِنِّي قَرِيبٌ أُجِيبُ دَعْوَةَ الدَّاعِ إِذَا دَعَانِ فَلْيَسْتَجِيبُوا لِي وَلْيُؤْمِنُوا بِي لَعَلَّهُمْ يَرْشُدُونَ ﴿١٨٦﴾

186. మరియు నా దాసులు, నా గురించి నిన్ను అడిగితే: "నేను (వారికి) అతి సమీపంలోనే ఉన్నాను. పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపు విని, జవాబిస్తాను. [133] కాబట్టి వారు సరైన మార్గం పొందటానికి, నా ఆదేశాన్ని శిరసావహించాలి మరియు నా యందు విశ్వాసం కలిగి ఉండాలి." అని, చెప్పు. [134]

أُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ إِلَىٰ نِسَائِكُمْ هُنَّ لِبَاسٌ لَّكُمْ وَأَنتُمْ لِبَاسٌ لَّهُنَّ عَلِمَ اللَّهُ أَنَّكُمْ كُنتُمْ تَخْتَانُونَ أَنفُسَكُمْ فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنكُمْ فَالْآنَ بَاشِرُوهُنَّ وَابْتَغُوا مَا كَتَبَ اللَّهُ لَكُمْ وَكُلُوا وَاشْرَبُوا حَتَّىٰ يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْأَبْيَضُ مِنَ الْخَيْطِ الْأَسْوَدِ مِنَ الْفَجْرِ ثُمَّ أَتِمُّوا الصِّيَامَ إِلَى اللَّيْلِ وَلَا تُبَاشِرُوهُنَّ وَأَنتُمْ عَاكِفُونَ فِي الْمَسَاجِدِ تِلْكَ حُدُودُ اللَّهِ فَلَا

187. ఉపవాసపు రాత్రులందు మీకు మీ భార్యలతో రతిక్రీడ (*రఫస్*) ధర్మసమ్మతం చేయబడింది. వారు మీ వస్త్రాలు, మీరు వారి వస్త్రాలు. వాస్తవానికి మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారనే విషయం అల్లాహ్‌కు తెలుసు. కావున ఆయన మీ పశ్చాత్తాపాన్ని స్వీకరించాడు మరియు మిమ్మల్ని మన్నించాడు. ఇక నుండి మీరు మీ భార్యలతో సంభోగం (*బాషిర్*) చేయండి మరియు అల్లాహ్ మీ కొరకు వ్రాసిన దానిని కోరండి. మరియు ఉదయకాలపు తెల్లరేఖలు రాత్రి నల్లచారల నుండి స్పష్టపడే వరకు, మీరు తినండి, త్రాగండి. ఆ తరువాత చీకటి పడేవరకూ మీ ఉపవాసాన్ని పూర్తి చెయ్యండి. కాని మస్జిద్‌లలో *ఏ'తెకాఫ్* పాటించేటప్పుడు, మీరు మీ స్త్రీలతో సంభోగించకండి. [135] ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు, కావున

---

133) ఉపవాసం విరమించే వేళలో చేసే ప్రార్థన (*దు'ఆ*) అంగీకరించబడుతుంది. (ముస్నద్ *అ'హ్మద్*, తిర్మిజీ', నసాయీ', ఇబ్నె-మాజా – ఇబ్నె-కసీ'ర్ – వ్యాఖ్యానం).

134) చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం 8, 'హదీస్' నం. 509.

135) చూడండి, 7:189. *ఏ'తెకాఫ్:* అంటే మస్జిద్‌లో అల్లాహ్ (సు.త.)ను ధ్యానిస్తూ ఏకాంతంగా గడపటం. *ఏ'తెకాఫ్* పాటించే వారు స్త్రీలతో సంభోగించరాదు. కాలకృత్యాలకు తప్ప, మస్జిద్ విడిచి బయటికి పోరాదు. తోటి వారితో అనవసరమైన మాట్లలో పడరాదు.

تَقۡرَبُوۡهَا ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ اٰيٰتِهٖ
لِلنَّاسِ لَعَلَّهُمۡ يَتَّقُوۡنَ ﴿187﴾

ఉల్లంఘించే (ఉద్దేశంతో) వీటిని సమీపించకండి. వారు భయ-భక్తులు కలిగి ఉంటారని, ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టం చేస్తున్నాడు!

وَلَا تَاۡكُلُوۡۤا اَمۡوَالَـكُمۡ بَيۡنَكُمۡ
بِالۡبَاطِلِ وَتُدۡلُوۡا بِهَآ اِلَى الۡحُـکَّامِ
لِتَاۡكُلُوۡا فَرِيۡقًا مِّنۡ اَمۡوَالِ النَّاسِ
بِالۡاِثۡمِ وَاَنۡتُمۡ تَعۡلَمُوۡنَ ﴿188﴾

188. మరియు మీరు ఒకరి సొమ్మును మరొకరు అన్యాయంగా కబళించకండి మరియు మీకు తెలిసి కూడా అక్రమమైన రీతిలో, ఇతరుల ఆస్తిలో కొంత భాగం తినే దురుద్దేశంతో, న్యాయాధికారులకు లంచాలు ఇవ్వకండి. (**3/8**)

يَسۡـئَلُوۡنَكَ عَنِ الۡاَهِلَّةِ ؕ قُلۡ هِىَ
مَوَاقِيۡتُ لِلنَّاسِ وَالۡحَجِّ ؕ وَلَيۡسَ
الۡبِرُّ بِاَنۡ تَاۡتُوا الۡبُيُوۡتَ مِنۡ
ظُهُوۡرِهَا وَلٰـكِنَّ الۡبِرَّ مَنِ اتَّقٰى
وَاۡتُوا الۡبُيُوۡتَ مِنۡ اَبۡوَابِهَا وَاتَّقُوا
اللّٰهَ لَعَلَّكُمۡ تُفۡلِحُوۡنَ ﴿189﴾

189. * (ఓ ప్రవక్తా!) వారు నిన్ను మారే చంద్రుని (రూపాలను) గురించి అడుగుతున్నారు. నీవు వారితో ఇలా అను: "అవి ప్రజలకు కాలగణనను మరియు *'హజ్జ్'* దినాలను తెలియజేస్తాయి." మీరు మీ ఇళ్ళలోకి వాటి వెనుక భాగం నుండి ప్రవేశించడం సత్కార్యం (*బిర్ర్*) కాదు. దైవభీతి కలిగి ఉన్న వాడే సత్కార్యం చేసిన వాడు. కనుక మీరు ఇండ్లలో వాటి ద్వారాల నుండియే ప్రవేశించండి. మరియు మీరు సాఫల్యం పొందటానికి అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి.

وَقَاتِلُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ الَّذِيۡنَ
يُقَاتِلُوۡنَكُمۡ وَلَا تَعۡتَدُوۡا ؕ اِنَّ اللّٰهَ
لَا يُحِبُّ الۡمُعۡتَدِيۡنَ ﴿190﴾

190. మరియు మీతో పోరాడేవారితో, మీరు అల్లాహ్ మార్గంలో పోరాడండి, కాని హద్దులను అతిక్రమించకండి. నిశ్చయంగా, అల్లాహ్ హద్దులను అతిక్రమించే వారిని ప్రేమించడు. [136]

---

136) ఈ *ఆయత్‌లో* ధర్మపోరాటం (*జిహాద్*): అంటే ఎవరైతే మీతో పోరాడుతారో, అలాంటి వారితో మీరు పోరాడండని, అనుమతి ఇవ్వబడింది. చూడండి, 22:39. ఆ *ఆయత్* ధర్మ పోరా టాన్ని (*జిహాద్‌ను*) గురించి **మొదటి సారిగా** అవతరింపజేయబడిందని చాలా మంది *'హదీస్' వేత్తలు* వ్రాశారు, ('తబరీ, ఇబ్నె-కసీ'ర్). హద్దులను అతిక్రమించకూడదు అంటే, స్త్రీల, పిల్లల, వృద్ధుల హత్య చేయకూడదు. ఎవరైతే మీతో పోరాడుతారో, వారితోనే పోరాడాలి. పంటపొలా లను, చెట్లు-చేమలను, పశువులను, అనవసరంగా పాడు చేయరాదు. పోరాటాన్ని గురించి చూ. 4:91, 60:8, 'స. బు'ఖారీ, పు. 4, 'హ. నం. 4.

ఖత్ల్: Kill చంపు, సంహరించు, హత్య, నాశనము. Fight యుద్ధము, పోరాడు, పోట్లాడు, కొట్లాడు, జగడమాడు వగైరా.

وَاقْتُلُوْهُمْ حَيْثُ ثَقِفْتُمُوْهُمْ وَاَخْرِجُوْهُمْ مِّنْ حَيْثُ اَخْرَجُوْكُمْ وَالْفِتْنَةُ اَشَدُّ مِنَ الْقَتْلِ ۚ وَلَا تُقٰتِلُوْهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ حَتّٰى يُقٰتِلُوْكُمْ فِيْهِ ۚ فَاِنْ قٰتَلُوْكُمْ فَاقْتُلُوْهُمْ ۗ كَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ﴿١٩١﴾

191. మరియు వారు, మీకు ఎక్కడ ఎదురైతే అక్కడ వారితో తలపడండి. మరియు వారు మిమ్మల్ని ఎచ్చటి నుండి తరిమివేశారో, మీరు కూడా వారిని అచ్చటి నుండి తరిమివేయండి. మరియు సత్య ధర్మానికి అడ్డుగా నిలవటం *(ఫిత్నహ్)*,[137] చంపటం కంటే ఘోరమైనది. *మస్జిద్ అల్-'హరామ్* వద్ద వారు మీతో యుద్ధం చేయనంత వరకు మీరూ వారితో అక్కడ యుద్ధం చేయకండి.[138] ఒకవేళ వారే, మీతో (ఆ పవిత్ర స్థలంలో) యుద్ధంచేస్తే మీరుకూడా వారితో యుద్ధం చేయండి. సత్య-తిరస్కారులకు శిక్ష ఇలాగే ఉంటుంది.

فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٩٢﴾

192. ఒకవేళ వారు (యుద్ధం చేయటం) మానుకుంటే (మీరు కూడా మానుకోండి). ఎందుకంటే నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَقٰتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ لِلّٰهِ ۗ فَاِنِ انْتَهَوْا فَلَا عُدْوَانَ اِلَّا عَلَى الظّٰلِمِيْنَ ﴿١٩٣﴾

193. మరియు *ఫిత్నా*[139] ముగిసిపోయే వరకు మరియు అల్లాహ్ ధర్మం మాత్రమే స్థాపించబడే వరకు మీరు వారితో పోరాడుతూ ఉండండి. ఒకవేళ వారు మానుకుంటే, దుర్మార్గులపైనే ఆధిక్యత చూపాలి.[140]

జిహాద్: కొరకు చూ. 2:218, వ్యా. 162, 5:54 వ్యా.40, 22:78 వ్యా. 54.

137) **ఫిత్నా:** అంటే సత్యతిరస్కారం, *షిర్క్*, సత్య ధర్మానికి అడ్డుగా నిలవటం. సత్యాన్ని స్వీకరించిన వారిని హింసా, దౌర్జన్యాలకు గురిచేయడం. చూ. 'స. బు'ఖారీ, పు. 2, 'హదీస్' నం. 797. *ఫిత్నతున్:* యొక్క ఇతర అర్థాలు పీడన, బాధ, ఉపద్రవం, ప్రేరేపించటం, కలతలు రేకెత్తించటం, శోధన, పురికొల్పటం, పరీక్ష మరియు దుష్కృత్యం మొదలైనవి.

138) **మస్జిద్ అల్-'హరామ్** సరిహద్దులో యుద్ధం చేయటం నిషేధించబడింది. అది శాంతి నిలయం, కాని ఎవరైనా దానిని లెక్క చేయక మీపై దాడిచేసి మిమ్మల్ని చంపగోరితే, అలాంటి వారితో మీరు అక్కడ యుద్ధం చేసి వారిని చంపవచ్చు!

139) చూడండి, 2:191, వ్యాఖ్యానం-137.

140) చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం 1, 'హదీస్' నం. 24.

194. నిషిద్ధ మాసానికి బదులు నిషిద్ధ మాసము. మరియు *నిషిద్ధ స్థలాలలో న్యాయ ప్రతీకారం (ఖి'సా'స్) తీర్చుకోవచ్చు.* [141] కాబట్టి మీపై ఎవరైనా దాడిచేస్తే, మీరు కూడా వారిపై అదేవిధంగా దాడి చేయండి. మరియు అల్లాహ్ యందు భయ భక్తులు కలిగి ఉండండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ భయ-భక్తులు గలవారికి తోడుగా ఉంటాడని తెలుసుకోండి.

اَلشَّهْرُ الْحَرَامُ بِالشَّهْرِ الْحَرَامِ وَالْحُرُمٰتُ قِصَاصٌ ؕ فَمَنِ اعْتَدٰى عَلَيْكُمْ فَاعْتَدُوْا عَلَيْهِ بِمِثْلِ مَا اعْتَدٰى عَلَيْكُمْ ۪ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ مَعَ الْمُتَّقِيْنَ ﴿194﴾

195. మరియు అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టండి. మరియు మీ చేతులారా మిమ్మల్ని మీరు వినాశంలో పడవేసుకోకండి. మేలు చేయండి. నిశ్చయంగా, అల్లాహ్ మేలు చేసేవారిని ప్రేమిస్తాడు.

وَاَنْفِقُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ وَلَا تُلْقُوْا بِاَيْدِيْكُمْ اِلَى التَّهْلُكَةِ ۛۚ وَاَحْسِنُوْا ۛۚ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿195﴾

196. మరియు అల్లాహ్ (ప్రసన్నత) కొరకు *'హజ్జ్* మరియు *'ఉమ్రా* పూర్తి చేయండి. [142] ఒకవేళ మీరు నిలువరించబడితే, మీరు ఇవ్వగలిగిన బలి (*ఖుర్బాని*) ఇవ్వండి. [143]

وَاَتِمُّوا الْحَجَّ وَالْعُمْرَةَ لِلّٰهِ ؕ فَاِنْ اُحْصِرْتُمْ فَمَا اسْتَيْسَرَ مِنَ الْهَدْىِ ۚ وَلَا تَحْلِقُوْا رُءُوْسَكُمْ

---

141) పై తాత్పర్యం నోబుల్ ఖుర్ఆనును అనుసరించి ఉంది. నిషిద్ధ మాసాలు: *జు'ల్ ఖాఇదహ్, జు'ల్-'హిజ్జహ్, ము'హర్రం* మరియు *రజబ్* (*హిజ్రీ* శకపు 11, 12, 1 & 7వ మాసాలు). ఈ మాసాలలో యుద్ధం చేయటం ఇస్లాంకు పూర్వం నుండి కూడా అరేబియా వాసులలో నిషేధించబడి ఉండెను. చూ. 2:217. ఈ నిషేధాలను అందరూ గౌరవించాలి. ఎదుటి వారు వాటిని గౌరవించని పక్షంలో వారితో పోరాడి ప్రతీకారం చేయవచ్చు.

142) **'ఉమ్రా:** *'హజ్జ్* సమయంలో కాకుండా వేరే దినాలలో కూడా *'ఉమ్రా* చేయవచ్చు. *'ఉమ్రా* చేయగోరే వారు *'హరమ్* సరిహద్దు నుండి, (*మీఖాత్* సరిహద్దు బయటి నుండి వచ్చేవారు *మీఖాత్* నుండి) *ఇ'హ్రామ్* ధరించి, (అంటే పురుషులు, ఒక తెల్లని లుంగీ కట్టుకొని మరొక తెల్ల దుప్పటిని శరీరంపై కప్పుకోవటం. స్త్రీలకు, వారు ధరించిన బట్టలే *ఇ'హ్రామ్;* మగవారి వలే వారికి ప్రత్యేకమైన *ఇ'హ్రామ్* దుస్తులు లేవు). *'హరమ్*కు వచ్చి *కా'అబహ్* చుట్టు **7** ప్రదక్షిణలు (*'తవాఫ్*) చేసి, రెండు రకాతులు *నమా'జ్* చేసి, తరువాత *'సఫా-మర్వా*ల మధ్య **7** సార్లు పచార్లు (*స'యీ*) చేసిన తరువాత (స్త్రీలు) తల వెంట్రుకలను కొంత మట్టుకు కత్తిరించుకోవాలి. పురుషులు శిరోముండనం చేయించుకొని లేక తల వెంట్రుకలను కొంత మట్టుకు కత్తిరించుకొని *ఇ'హ్రామ్* విడవాలి. *మీఖాత్* మరియు *'హరమ్* సరిహద్దును మహాప్రవక్త ('స'అ.స.) సూచించారు.

143) దైవప్రవక్త ('స'అ.స.) **6వ** హిజ్రీలో *'ఉమ్రా* కొరకు వచ్చినప్పుడు **'హుదైబియహ్** దగ్గర

حَتّٰى يَبْلُغَ الْهَدْىُ مَحِلَّهٗ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ بِهٖۤ اَذًى مِّنْ رَّاْسِهٖ فَفِدْيَةٌ مِّنْ صِيَامٍ اَوْ صَدَقَةٍ اَوْ نُسُكٍ ۚ فَاِذَآ اَمِنْتُمْ ٚ فَمَنْ تَمَتَّعَ بِالْعُمْرَةِ اِلَى الْحَجِّ فَمَا اسْتَيْسَرَ مِنَ الْهَدْىِ ۚ فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ ثَلٰثَةِ اَيَّامٍ فِى الْحَجِّ وَسَبْعَةٍ اِذَا رَجَعْتُمْ ؕ تِلْكَ عَشَرَةٌ كَامِلَةٌ ؕ ذٰلِكَ لِمَنْ لَّمْ يَكُنْ اَهْلُهٗ حَاضِرِى الْمَسْجِدِ الْحَرَامِ ؕ وَاتَّقُوا

బలి జంతువు దాని గమ్యస్థానానికి చేరనంత వరకు మీరు శిరో ముండనం చేసుకోకండి.[144] కానీ, మీలో ఎవడైనా వ్యాధిగ్రస్తుడై ఉంటే లేదా అతని తలకు బాధ ఉంటే (శిరో ముండనం చేసుకొని) దానికి పరిహారంగా (3 రోజులు) ఉపవాసం ఉండాలి. లేదా దాన-ధర్మాలు చేయాలి (6 గురు నిరుపేదలకు భోజనం పెట్టాలి), లేదా బలి ఇవ్వాలి. కాని శాంతి భద్రతలు ఉన్న సమయాలలో ఎవడైనా *'హజ్జె తమత్తు*[145] చేయదలచుకుంటే, అతడు తనశక్తిమేరకు బలి[146] ఇవ్వాలి. కాని ఎవడైతే *ఖుర్బానీ* ఇవ్వలేడో *'హజ్జ్* కాలంలో మూడు దినాలు మరియు (ఇంటికి) తిరిగి వచ్చిన పిమ్మట

ఆగారు. అప్పుడు మక్కహ్ లోని *ముష్రిక్ ఖురైషులు* వారిని మక్కహ్ లో ప్రవేశించి *'ఉమ్రా* చేయటానికి అనుమతి ఇవ్వలేదు. వారు *ముష్రిక్ ఖురైషులతో* సంధి చేసుకున్నారు. *'హుదైబియహ్‌లోనే* తమ బలి (*ఖుర్బానీ*) చేసి, తమ శిరోముండనాలు చేయించుకొని, *ఇ'హ్రాం* వదిలారు. తరువాత **7వ** హిజ్రీలో వచ్చి *'ఉమ్రా* చేశారు.

144) శాంతి సమయాలలో *'హజ్జ్* యొక్క అన్ని *మనాసిక్‌లు* పూర్తి చేయనంత వరకు శిరోముండనం చేయించుకోకూడదు అంటే, *ఇ'హ్రామ్* విడవకూడదు.

145) *తమత్తు'*: అంటే **'హజ్జ్** కాలంలో *'ఉమ్రా* కొరకు *ఇ'హ్రామ్* ధరించి *'ఉమ్రా* చేసి శిరోముండనం చేసి, *ఇ'హ్రామ్* విడవాలి. మరల **8వ** *జి'ల్-'హజ్జ్* రోజున 'హజ్జ్ కొరకు *ఇ'హ్రామ్* ధరించాలి. దీనికి బలి ఇవ్వవలసి ఉంటుంది. బలి ఇవ్వలేని వారు **10** రోజులు (*'హజ్జ్* కాలంలో **3** రోజులు *'హజ్జ్* తరువాత **7** రోజులు), ఉపవాసాలుండాలి. *'హజ్జ్* 3 రకాలుగా చేయవచ్చు: అవి (i) *ఇఫ్రాద్*: అంటే *'హజ్జ్* సంకల్పంతో *ఇ'హ్రాం* ధరించి కేవలం *'హజ్జ్* మాత్రమే చేయటం. దీనికి బలి అవసరం లేదు. ఇది *'హరమ్* ప్రాంతంలో నివసించేవారు చేసే *'హజ్జ్*, (ii) *తమత్తు'*: పైన వివరించిన విధం. *'హజ్జె తమత్తు'*కు బలి (*ఖుర్బానీ*) ఇవ్వటం *వాజిబ్*. (iii) *ఖిరన్*: ఒకే *ఇ'హ్రామ్‌తో* *'ఉమ్రా* మరియు *'హజ్జ్* నెరవేర్చటం. *తవాఫ్, సయీ* చేసిన తరువాత తల వెంట్రుకలను కత్తిరించుకోకుండా *'హజ్జ్* వరకు *ఇ'హ్రాంలోనే* ఉండి *'హజ్జ్* విధులు నెరవేర్చిన పిదప 10వ తేదీన *ఇ'హ్రామ్* విడవటం. *'హజ్జె ఖిరన్‌కు* కూడా బలి (*ఖుర్బానీ*) ఇవ్వటం *వాజిబ్*.

146) *హద్‌యున్*, బలి (*ఖుర్బానీ*): ఒక వ్యక్తికి ఒక మేక లేక గొర్రె; లేక ఏడుగురు కలిసి ఒక ఆవు, ఎద్దు, లేక ఒంటె బలి చేయవచ్చు.

ఏడు దినాలు ఉపవాసం ఉండాలి, ఈ విధంగా మొత్తం **పది** దినాలు ఉపవాసాలు ఉండాలి. ఇది *మస్జిద్ అల్-'హరామ్* దగ్గర నివసించని వారికి మాత్రమే. మరియు అల్లాహ్ యెడల భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ శిక్ష విధించ టంలో చాలా కఠినుడు, అని తెలుసుకోండి.

اللّٰهَ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ۝١٩٦

197. *'హజ్జ్* మాసములు నిర్ధారితమై ఉన్నాయి. ఈ నిర్ణీత మాసాలలో *'హజ్జ్* చేయటానికి సంకల్పించిన వ్యక్తి *'హజ్జ్* (*ఇ'హ్రామ్*)లో వున్న సమయంలో (భార్యతో) రతిక్రీడ (*రఫ'స్*)కు, దుష్ట కార్యాలకు మరియు కలహాలకు దూరంగా ఉండాలి. మీరు చేసే మంచి పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు. (*'హజ్జ్* యాత్రకు) కావలసిన వస్తు సామాగ్రిని తీసుకు వెళ్ళండి. దైవభీతియే నిశ్చయంగా, అన్నిటికంటే ఉత్తమమైన సామగ్రి. కనుక ఓ బుద్ధిమంతులారా! కేవలం నా (అల్లాహ్) యందే భయ-భక్తులు కలిగి ఉండండి.

اَلْحَجُّ اَشْهُرٌ مَّعْلُوْمٰتٌ ۚ فَمَنْ فَرَضَ فِيْهِنَّ الْحَجَّ فَلَا رَفَثَ وَلَا فُسُوْقَ وَلَا جِدَالَ فِى الْحَجِّ ؕ وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ يَّعْلَمْهُ اللّٰهُ ؕ وَتَزَوَّدُوْا فَاِنَّ خَيْرَ الزَّادِ التَّقْوٰى ز وَاتَّقُوْنِ يٰٓاُولِى الْاَلْبَابِ ۝١٩٧

198. (*'హజ్జ్* యాత్రలో) మీరు మీ ప్రభువు అనుగ్రహాలు అన్వేషిస్తే [147] అందులో దోషం లేదు. *'అరఫాత్* [148] నుండి బయలుదేరిన తరువాత *మష్అరిల్ 'హరామ్ (ముజ్'దలిఫా)* [149] వద్ద (ఆగి) అల్లాహ్‌ను

لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَبْتَغُوْا فَضْلًا مِّنْ رَّبِّكُمْ ؕ فَاِذَآ اَفَضْتُمْ مِّنْ عَرَفٰتٍ فَاذْكُرُوا اللّٰهَ عِنْدَ الْمَشْعَرِ الْحَرَامِ ۖ وَاذْكُرُوْهُ كَمَا

---

147) అనుగ్రహాలు అంటే *'హజ్జ్* యాత్రలో వ్యాపారం వగైరా చేయటం ధర్మసమ్మతమే.

148) **'అరఫాత్:** మక్కహ్ నుండి దాదాపు **12** కి. మీ. దూరంలో *'హరమ్* సరిహద్దులకు బయట నున్న ఒక మైదానం. అందులో ఒక చిన్న కొండ ఉంది దాని పేరు *జబలె-ర'హ్మా*. దైవప్రవక్త ('స'అ.స.) *'హజ్జ్* చేసినప్పుడు దాని దగ్గర నిలిచి *'హజ్జ్* ఉపన్యాసం (*ఖు'త్బా*) ఇచ్చారు. *'హజ్జ్* చేయాలని సంకల్పించిన వారు *జు'ల్-'హిజ్జహ్* **9**వ తేదీన మధ్యాహ్నం నుండి **10**వ తేదీ *ఫజ్ర్ అ'జాన్* సమయం వరకు *'హజ్జ్ నియ్యత్*తో *ఇ'హ్రాం* ధరించి కొంత సమయం ఈ మైదానంలో గడపడం మరియు అల్లాహ్ (సు.త.)ను ప్రార్థించడం విధి. *'హదీస్'* ప్రకారం *'అరఫాత్*లో ఆగడమే *'హజ్జ్*.

149) *మస్జిద్* **మష్అరిల్-'హరామ్**, *ము'జ్దలిఫా*లో ఉంది. *జు'ల్-'హిజ్జహ్* **9**వ తేదీన *'హాజీలు*

هٰدٰىكُمْ ۚ وَاِنْ كُنْتُمْ مِّنْ قَبْلِهٖ لَمِنَ الضَّآلِّيْنَ ﴿١٩٨﴾

స్మరించండి. మరియు ఆయన మీకు బోధించిన విధంగా ఆయనను స్మరించండి, వాస్తవానికి మీరు పూర్వం మార్గభ్రష్టులుగా ఉండేవారు.

ثُمَّ اَفِيْضُوْا مِنْ حَيْثُ اَفَاضَ النَّاسُ وَاسْتَغْفِرُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٩٩﴾

199. తరువాత ప్రజలంతా ఎక్కడ నుంచి వెళ్తారో, అక్కడ నుంచి మీరూ వెళ్ళండి. అల్లాహ్‌ను క్షమాభిక్ష వేడుకోండి. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

فَاِذَا قَضَيْتُمْ مَّنَاسِكَكُمْ فَاذْكُرُوا اللّٰهَ كَذِكْرِكُمْ اٰبَآءَكُمْ اَوْ اَشَدَّ ذِكْرًا ؕ فَمِنَ النَّاسِ مَنْ يَّقُوْلُ رَبَّنَآ اٰتِنَا فِى الدُّنْيَا وَمَا لَهٗ فِى الْاٰخِرَةِ مِنْ خَلَاقٍ ﴿٢٠٠﴾

200. ఇక మీ (*'హజ్జ్'*) విధులను [150] పూర్తి చేసిన తరువాత, మీరు మీ తాత ముత్తాతలను (పూర్వం) స్మరించే విధంగా, ఇంకా దాని కంటే అధికంగా అల్లాహ్‌ను స్మరించండి. కాని వారిలో కొందరు: "ఓ మా ప్రభూ! మాకు ఈ లోకంలో (అన్నీ) ప్రసాదించు!" అని ప్రార్థిస్తారు. అలాంటి వారికి పరలోకంలో ఎలాంటి భాగం ఉండదు.

وَمِنْهُمْ مَّنْ يَّقُوْلُ رَبَّنَآ اٰتِنَا فِى الدُّنْيَا حَسَنَةً وَّفِى الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ ﴿٢٠١﴾

201. వారిలో మరికొందరు: "ఓ మా ప్రభూ! మాకు ఇహలోకంలో మంచిని మరియు పరలోకంలో కూడా మంచిని ప్రసాదించు

'అరఫాత్ మైదానంలో కొంతకాలం గడిపి *మగ్రిబ్* తరువాత ఇక్కడకు చేరుకొని, *మ'గ్రిబ్* మరియు *'ఇషా నమా'జ్‌*లు కలిపి చేయడం *మస్నూన్.* వారు రాత్రి ఇక్కడ గడిపి, 10వ తేదీ *ఫజ్ర్ నమా'జ్* చదివి సూర్యోదయం తరువాత మీనాకు చేరుకుంటారు. ఇక్కడి నుండి *జమరాత్‌ల*పై విసర టానికి, చిన్నచిన్న కంకర రాళ్ళు ఏరుకుంటారు. *ము'జ్దలిఫా 'హరమ్* సరిహద్దులలోనే ఉంది.

150) మిగిలిన *'హజ్జ్'* విధులు 10, 11, 12 మరియు (13) *జిల్'హజ్జ్* తేదీలలో పూర్తిచేయాలి. ఈ రోజులలో *ఇ'హ్రామ్* లేకుండానే మక్కహ్ కు పోయి *తవాఫె 'జియారహ్* మరియు *స'యీ అల్- 'హజ్జ్* పూర్తిచేసుకోవాలి. ఈ **3** రోజులు *మీనా*లోనే ఉండి, అల్లాహ్ (సు.త.)ను ప్రార్థించాలి. 10వ తేదీన సూర్యోదయం తరువాత కేవలం మొదటి (*జమరతుల్ -'అఖబహ్*)పై - ఏదైతే మక్కహ్ వైపుకు ఉందో **7** చిన్నచిన్న కంకరరాళ్లు రువ్వాలి. 11 మరియు 12 తేదీలలో *"జుహ్ర్ నమా'జ్* తరువాత మూడు *జమరాత్‌ల* పైనన్నూ ఒక్కొక్క దానిపై **7** చొప్పున కంకర రాళ్ళు రువ్వాలి.

జమరాత్: అంటే, ఇస్మా'ఈల్ ('అ.స)ను అతని తండ్రి ఇబ్రాహీమ్ ('అ.స.), అల్లాహు త'ఆలా ఆజ్ఞతో *జ'బ్హ్* చేయటానికి తీసుకొని పోయేటప్పుడు, *షై'తాన్* వారిని, అల్లాహు త'ఆలా ఆజ్ఞను ఉల్లంఘించటానికి, 3 సార్లు ప్రేరేపించిన జ్ఞాపకార్థం నియమించిన 3 గుర్తులు.

మరియు మమ్మల్ని నరకాగ్ని నుండి కాపాడు!" అని ప్రార్థిస్తారు.

أُولَٰٓئِكَ لَهُمْ نَصِيبٌ مِّمَّا كَسَبُوا ۚ وَاللَّهُ سَرِيعُ الْحِسَابِ ﴿٢٠٢﴾

202. వారందరి కొరకు వారు సంపాదించిన దానిలో నుంచి (ఉభయ లోకాలలో) వాటా లభిస్తుంది. మరియు అల్లాహ్ లెక్క తీసుకోవటంలో అతి శీఘ్రుడు. **(1/2)**

وَاذْكُرُوا اللَّهَ فِي أَيَّامٍ مَّعْدُودَاتٍ ۚ فَمَن تَعَجَّلَ فِي يَوْمَيْنِ فَلَا إِثْمَ عَلَيْهِ وَمَن تَأَخَّرَ فَلَا إِثْمَ عَلَيْهِ ۚ لِمَنِ اتَّقَىٰ ۗ وَاتَّقُوا اللَّهَ وَاعْلَمُوا أَنَّكُمْ إِلَيْهِ تُحْشَرُونَ ﴿٢٠٣﴾

203. * మరియు నియమిత (గణించదగిన) రోజులలో అల్లాహ్‌ను స్మరించండి. [151] ఎవడైనా త్వరగా రెండు రోజులలోనే వెళ్ళిపోయినా, అతనిపై ఎలాంటి దోషంలేదు. మరెవడైనా నిదానించి (13వ తేదీ వరకు) నిలిచిపోయినా [152] - ఎవడైతే దైవభీతి కలిగి ఉంటాడో - వాడిపై ఎటువంటి దోషము ఉండదు! మరియు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు నిశ్చయంగా, మీరంతా ఆయన సన్నిధిలో హాజరు చేయబడుతారనేది తెలుసుకోండి.

وَمِنَ النَّاسِ مَن يُعْجِبُكَ قَوْلُهُ فِي الْحَيَاةِ الدُّنْيَا وَيُشْهِدُ اللَّهَ عَلَىٰ مَا فِي قَلْبِهِ وَهُوَ أَلَدُّ الْخِصَامِ ﴿٢٠٤﴾

204. మరియు ప్రజలలో నుండి ఒక వ్యక్తి మాటలు ఇహలోక జీవితంలో నీకు సంతోషం కలుగ జేయవచ్చు; మరియు తన సంకల్ప శుద్ధిని తెలుపడానికి అతడు అల్లాహ్‌ను సాక్షిగా నిలబెట్టవచ్చు! కాని, వాస్తవానికి, అతడు ఘోరమైన జగడాలమారి కావచ్చు! [153]

---

151) *తష్రీఖ్* దినాలలో అంటే *జు'ల్-'హిజ్జహ్* 11, 12, 13 తేదీలలో వీలైనంతవరకు *తక్బీర్* చద వాలి: "**అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లాఇలాహ ఇల్లల్లాహ్, వల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వ లిల్లాహిల్ హమ్ద్**." కంకర రాళ్ళు విసురునపుడు ప్రతి కంకరరాయి విసిరిన తర్వాత ఇది చదవటం *సున్నత్*. (*నీల్ అల్-అవ్తార్* పు. 5, పేజీ 86).

152) మూడు *జమరాత్‌*లపై 11, 12 *జు'ల్-'హిజ్జహ్* తేదీలలో కంకర రాళ్లను రువ్వాలి. 12వ తేదీన *మ'గ్రిబ్* కు ముందు మీనా విడువలేకపోతే, 13వ తేదీన కూడా *"జుహ్ర్ నమా'జ్* తరువాత మూడు *జమరాత్* లపై కంకరరాళ్ళను విసిరి మినాను విడవాలి.

153) 'స. బు'ఖారీ, పుస్తకం 3, 'హదీస్' నం. 637. ఇలాంటి వారి ఉదాహరణకు చూ. 2:8-12.

وَاِذَا تَوَلّٰى سَعٰى فِى الْاَرْضِ لِيُفْسِدَ
فِيْهَا وَيُهْلِكَ الْحَرْثَ وَالنَّسْلَ ؕ
وَاللّٰهُ لَا يُحِبُّ الْفَسَادَ ﴿٢٠٥﴾

205. మరియు అతడు (నీ వద్ద నుండి) తిరిగి పోయి లోకంలో కల్లోలం రేకెత్తించటానికి, పంట పొలాలను మరియు పశువులను నాశనం చేయటానికి పాటుపడవచ్చు. మరియు అల్లాహ్ కల్లోలాన్ని ఏ మాత్రం ఇష్టపడడు.

وَاِذَا قِيْلَ لَهُ اتَّقِ اللّٰهَ اَخَذَتْهُ الْعِزَّةُ
بِالْاِثْمِ فَحَسْبُهٗ جَهَنَّمُ ؕ وَلَبِئْسَ
الْمِهَادُ ﴿٢٠٦﴾

206. మరియు: "అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండు." అని అతనితో అన్నప్పుడు, అహంభావం అతనిని మరింత పాపానికే ప్రేరేపిస్తుంది. కావున అలాంటి వాడికి నరకమే గతి. మరియు అది ఎంతో చెడ్డ నివాస స్థలం!

وَمِنَ النَّاسِ مَنْ يَّشْرِىْ نَفْسَهُ
ابْتِغَآءَ مَرْضَاتِ اللّٰهِ ؕ وَاللّٰهُ
رَءُوْفٌۢ بِالْعِبَادِ ﴿٢٠٧﴾

207. మరియు మానవుల్లోనే – అల్లాహ్ సంతోషం పొందటానికి – తన ప్రాణమును అంకితం చేసేవాడూ ఉన్నాడు. మరియు అల్లాహ్ తన దాసుల యెడల చాలా కనికరుడు.[154]

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا ادْخُلُوْا فِى السِّلْمِ
كَآفَّةً ۖ وَلَا تَتَّبِعُوْا خُطُوٰتِ
الشَّيْطٰنِ ؕ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ﴿٢٠٨﴾

208. ఓ విశ్వాసులారా! మీరు *ఇస్లాం*లో (అల్లాహ్‌కు విధేయతలో) పూర్తిగా ప్రవేశించండి. మరియు *షైతాన్* అడుగు జాడలను అనుసరించకండి. నిశ్చయంగా, అతడు మీకు బహిరంగ శత్రువు!

فَاِنْ زَلَلْتُمْ مِّنْۢ بَعْدِ مَا جَآءَتْكُمُ
الْبَيِّنٰتُ فَاعْلَمُوْۤا اَنَّ اللّٰهَ عَزِيْزٌ
حَكِيْمٌ ﴿٢٠٩﴾

209. మీ వద్దకు స్పష్టమైన హితోపదేశాలు వచ్చిన పిదప కూడా, మీరు తప్పటడుగు వేస్తే! నిశ్చయంగా, అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు అని తెలుసుకోండి.

هَلْ يَنْظُرُوْنَ اِلَّاۤ اَنْ يَّاْتِيَهُمُ اللّٰهُ
فِىْ ظُلَلٍ مِّنَ الْغَمَامِ وَالْمَلٰٓئِكَةُ

210. ఏమీ? అల్లాహ్ స్వయంగా దైవ దూతలతో పాటు, మేఘాల ఛాయలలో ప్రత్యక్షం అయి (ప్రతి విషయపు) తీర్పు జరిగి

---

154) **అర్-రవూ'ఫు (83): *The Compassionate,* కనికరుడు** [=**అర్-ర'హీము (3):** *Most Merciful,* **అపార కరుణాప్రదాత**]. Kind, ఇవి రెండూ అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు.

పోవాలని వారు నిరీక్షిస్తున్నారా? మరియు సమస్త వ్యవహారాలు (నిర్ణయం కొరకు) అల్లాహ్ వైపుకే మరలించబడతాయి!

211. మేము ఎన్ని స్పష్టమైన సూచనలను (ఆయాత్ లను) వారికి ప్రసాదించామో ఇస్రాయీ'ల్ సంతతి వారిని అడగండి! [155] మరియు ఎవడు అల్లాహ్ యొక్క అనుగ్రహాలు తన వద్దకు చేరిన తరువాత, వాటిని తారుమారు చేస్తాడో! నిశ్చయంగా, అల్లాహ్ (అలాంటి వారిని) కఠినంగా శిక్షించగలవాడు.

212. సత్య-తిరస్కారులకు ఇహలోక జీవితం మనోహరమైనదిగా చేయబడింది. కావున వారు విశ్వాసులతో పరిహాసాలాడు తుంటారు, కానీ తీర్పు దినమున, దైవభీతి గలవారే వారికంటే ఉన్నత స్థానంలో ఉంటారు. మరియు అల్లాహ్, తాను కోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

213. పూర్వం, మానవులంతా ఒకే ఒక సమాజంగా ఉండేవారు. [156] అల్లాహ్ ప్రవక్తలను శుభవార్తలు ఇచ్చేవారుగా భయపెట్టే వారుగా చేసి పంపాడు. మరియు మానవులలో ఏర్పడిన భేదాలను

وَقُضِيَ الْاَمْرُ ؕ وَاِلَى اللّٰهِ تُرْجَعُ
الْاُمُوْرُ ﴿210﴾

سَلْ بَنِيْٓ اِسْرَآءِيْلَ كَمْ اٰتَيْنٰهُمْ
مِّنْ اٰيَةٍۢ بَيِّنَةٍ ؕ وَمَنْ يُّبَدِّلْ نِعْمَةَ
اللّٰهِ مِنْۢ بَعْدِ مَا جَآءَتْهُ فَاِنَّ اللّٰهَ
شَدِيْدُ الْعِقَابِ ﴿211﴾

زُيِّنَ لِلَّذِيْنَ كَفَرُوا الْحَيٰوةُ الدُّنْيَا
وَيَسْخَرُوْنَ مِنَ الَّذِيْنَ اٰمَنُوْا ۘ
وَالَّذِيْنَ اتَّقَوْا فَوْقَهُمْ يَوْمَ الْقِيٰمَةِ ؕ
وَاللّٰهُ يَرْزُقُ مَنْ يَّشَآءُ بِغَيْرِ
حِسَابٍ ﴿212﴾

كَانَ النَّاسُ اُمَّةً وَّاحِدَةً ۫ فَبَعَثَ
اللّٰهُ النَّبِيّٖنَ مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۪
وَاَنْزَلَ مَعَهُمُ الْكِتٰبَ بِالْحَقِّ
لِيَحْكُمَ بَيْنَ النَّاسِ فِيْمَا

---

155) ఈ సూచనలు ఉదాహరణకు: కర్ర, మాంత్రికులను ఓడించింది, సముద్రంలో త్రోవచేసింది, బండ నుండి 12 ఊటలను ప్రవహింపజేసింది, మేఘాల ఛాయలు ఏర్పరచింది, మన్న మరియు 'సల్వాలను దింపింది మొదలైనవి. ఇవన్నీ అల్లాహ్ (సు.త.) మహిమలను మరియు దైవప్రవక్త ('స'అ.స) నిజాయితీలను తెలుపుతున్నాయి. అయినా సత్య-తిరస్కారులు విశ్వసించలేదు.

156) అంటే **తౌ'హీద్** - ఏక దైవ సిద్ధాంతంపై ఉండటం. ఆదమ్ ('అ.స.) నుండి నూ'హ్ ('అ.స.) వరకు ప్రజలు ఏకదైవ సిద్ధాంతంపై, తమ ప్రవక్తలను అనుసరిస్తూ వచ్చారు. నూ'హ్ ('అ.స.) కాలంలో *షై'తాన్* కలతలు రేకెత్తించటం వలన వారిమధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. సత్య-తిరస్కారం మరియు *షిర్క్* వ్యాపించాయి. ఆ తరువాత అల్లాహ్ (సు.త.) ప్రవక్తలను దివ్యగ్రంథాలతో – వారి భేదాభిప్రాయాలను దూరం చేయటానికి – పంపాడు (ఇబ్నె-కసీ'ర్).

اخْتَلَفُوْا فِيْهِ ۗ وَمَا اخْتَلَفَ فِيْهِ
اِلَّا الَّذِيْنَ اُوْتُوْهُ مِنْۢ بَعْدِ مَا
جَآءَتْهُمُ الْبَيِّنٰتُ بَغْيًاۢ بَيْنَهُمْ ۚ
فَهَدَى اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا لِمَا
اخْتَلَفُوْا فِيْهِ مِنَ الْحَقِّ بِاِذْنِهٖ ۗ
وَاللّٰهُ يَهْدِىْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ﴿213﴾

పరిష్కరించటానికి, ఆయన గ్రంథాన్ని సత్యంతో, వారితో పాటు అవతరింపజేశాడు. మరియు అది (దివ్యగ్రంథం) ఇవ్వబడిన వారు, స్పష్టమైన హితోపదేశాలు పొందిన తరువాత కూడా, పరస్పర ద్వేషాలవల్ల భేదాభిప్రాయాలు పుట్టించుకున్నారు. కాని అల్లాహ్ తన ఆజ్ఞతో, విశ్వాసులకు వారు వివాదాలాడుతున్న విషయంలో సత్య మార్గాన్ని చూపాడు. మరియు అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

اَمْ حَسِبْتُمْ اَنْ تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا
يَاْتِكُمْ مَّثَلُ الَّذِيْنَ خَلَوْا مِنْ
قَبْلِكُمْ ۗ مَسَّتْهُمُ الْبَاْسَآءُ وَالضَّرَّآءُ
وَزُلْزِلُوْا حَتّٰى يَقُوْلَ الرَّسُوْلُ وَالَّذِيْنَ
اٰمَنُوْا مَعَهٗ مَتٰى نَصْرُ اللّٰهِ ۗ اَلَآ اِنَّ
نَصْرَ اللّٰهِ قَرِيْبٌ ﴿214﴾

214. ఏమీ? మీరు (సులభంగా) స్వర్గంలో ప్రవేశించగలమని భావిస్తున్నారా? వాస్తవానికి మీ పూర్వీకులకు ఎదురైనటువంటి పరిస్థితులు మీకింకా ఎదురు కానేలేదు! వారిపై దురవస్థలు, రోగబాధలు విరుచుకు పడ్డాయి మరియు వారు కుదిపి వేయబడ్డారు, చివరకు ప్రవక్త మరియు విశ్వాసులైన అతని సహచరులు: "అల్లాహ్ సహాయం ఇంకా ఎప్పుడొస్తుంది?" అని వాపోయారు. వినండి! నిశ్చయంగా అల్లాహ్ సహాయం సమీపంలోనే ఉంది! [157]

يَسْـَٔلُوْنَكَ مَاذَا يُنْفِقُوْنَ ۗ قُلْ مَآ
اَنْفَقْتُمْ مِّنْ خَيْرٍ فَلِلْوَالِدَيْنِ
وَالْاَقْرَبِيْنَ وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنِ
وَابْنِ السَّبِيْلِ ۗ وَمَا تَفْعَلُوْا مِنْ
خَيْرٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ﴿215﴾

215. (ఓ ప్రవక్తా!) "మేము ఏం ఖర్చు చేయాలి?" అని, వారు (ప్రజలు) నిన్ను అడుగుతున్నారు. వారితో అను: "మీరు మంచిది ఏది ఖర్చుచేసినా సరే, అది మీ తల్లి-దండ్రుల, బంధువుల, అనాథుల, యాచించని పేదల (మసాకీన్) మరియు బాటసారుల కొరకు ఖర్చు చేయాలి. మరియు మీరు ఏ మంచిపని చేసినా అది అల్లాహ్‌కు తప్పక తెలుస్తుంది." [158]

---

157) విశ్వాసులకు అల్లాహ్ (సు.త.) సహాయం తప్పక లభిస్తుంది.
158) ఈ ఖర్చు, *నఫ్ల్ 'సదఖాత్* లను గురించి ఉంది. విధిగా ఇవ్వవలసిన *'జకాత్* కాదు. ఎందుకంటే, తల్లి-దండ్రులకు *'జకాత్* చెల్లదు. వారిని పోషించటం కుమారుల బాధ్యత.

216. యుద్ధం చేయటం మీకు కష్టంగా అనిపించినప్పటికీ అది మీపై విధిగా నిర్ణయించబడింది. [159] మరియు మీకు నచ్చని విషయమే మీకు మేలైనది కావచ్చు మరియు మీకు నచ్చే విషయమే మీకు హానికరమైనది కావచ్చు! మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు ఏమీ తెలియదు.

217. వారు నిషిద్ధ మాసాలలో యుద్ధం చేయటాన్ని గురించి నిన్ను అడుగుతున్నారు.[160] వారితో ఇలా అను: "వాటిలో యుద్ధం చేయటం మహా అపరాధం. కానీ (ప్రజలను) అల్లాహ్ మార్గాన్ని అవలంబించటం నుండి అవరోధాలు కలిగించటం మరియు ఆయన (అల్లాహ్)ను తిరస్కరించటం మరియు (ప్రజలను) మస్జిద్ *అల్-'హరామ్‌*ను దర్శించకుండా ఆటంకపరచడం మరియు అక్కడి వారిని దాని నుండి వెళ్ళగొట్టడం అల్లాహ్ దృష్టిలో అంతకంటే మహా అపరాధం. ఉపద్రవం (*ఫిత్నహ్*), రక్తపాతం కంటే ఘోరమైనది. [161] వారికి

كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ وَهُوَ كُرْهٌ
لَّكُمْ ۚ وَعَسٰٓى اَنْ تَكْرَهُوْا شَيْـًٔا
وَّهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَعَسٰٓى اَنْ تُحِبُّوْا
شَيْـًٔا وَّهُوَ شَرٌّ لَّكُمْ ؕ وَاللّٰهُ يَعْلَمُ
وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿216﴾

يَسْـَٔلُوْنَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ
قِتَالٍ فِيْهِ ؕ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ؕ
وَصَدٌّ عَنْ سَبِيْلِ اللّٰهِ وَكُفْرٌۢ بِهٖ
وَالْمَسْجِدِ الْحَرَامِ ۗ وَاِخْرَاجُ اَهْلِهٖ
مِنْهُ اَكْبَرُ عِنْدَ اللّٰهِ ۚ وَالْفِتْنَةُ
اَكْبَرُ مِنَ الْقَتْلِ ؕ وَلَا يَزَالُوْنَ
يُقَاتِلُوْنَكُمْ حَتّٰى يَرُدُّوْكُمْ عَنْ
دِيْنِكُمْ اِنِ اسْتَطَاعُوْا ؕ وَمَنْ
يَّرْتَدِدْ مِنْكُمْ عَنْ دِيْنِهٖ فَيَمُتْ

మైమూన్ బిన్ మహ్రాన్ అన్నారు: 'గమనించ వలసిన విషయం ఏమిటంటే ఈ ఖర్చు చేయటంలో, ఇంట్లో పెట్టే డ్రాయింగ్స్ గానీ, లేక సంగీత సాధనాలు గానీ, లేక ఇంటి అలంకరణకు వేసే పర్దాలు గానీ లేవు.'

159) చూడండి, 2:190-193, 22:39.

160) నిషిద్ధ మాసాలు, *హిజ్రీ* శకపు 1, 7, 11 & 12వ నెలలు, వివరాలకు చూడండి, 2:194 మరియు దాని వ్యాఖ్యానం-141. పైన పేర్కొన్న నిషిద్ధ మాసాలలో యుద్ధం చేయటం ఇస్లాంకు ముందు కూడా అరేబియాలో నిషిద్ధంగా ఉండేది. ఈ *ఆయత్* అవతరణను గురించి ఇలా ఉంది: ఒక *'స'హాబీల* దళం *రజబ్* నెలలో ఒక సత్య-తిరస్కారిని చంపి మరికొందరిని ఖైదీలుగా తీసుకుంటారు. అప్పుడు ఆ *'స'హాబీలకు రజబ్* నెల ప్రారంభమయ్యిందని తెలియదు. అప్పుడు సత్య-తిరస్కారులు: "ఈ ముస్లింలు నిషిద్ధ మాసాలను కూడా లెక్కచేయడం లేదు." అని నిందిస్తారు. ఆ సందర్భంలో ఈ *ఆయత్* అవతరింపజేయబడింది.

161) చూడండి, 2:191, వ్యాఖ్యానం-137.

సాధ్యమే అయితే మిమ్మల్ని మీ ధర్మం నుండి మళ్ళించ గలిగే వరకూ వారు మీతో యుద్ధం చేయడం మానరు. మరియు మీలో ఎవరైనా మతభ్రష్టులై సత్య-తిరస్కారులుగా మరణిస్తే, అలాంటి వారి మంచిపనులన్నీ ఇహపర లోకాలలో రెండింటిలోనూ వృథా అవుతాయి. మరియు అలాంటి వారు నరకాగ్నివాసు లవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు."

وَهُوَ كَافِرٌ فَاُولٰٓئِكَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿217﴾

218. నిశ్చయంగా, విశ్వసించిన వారు మరియు (అల్లాహ్ మార్గంలో తమ జన్మ భూమిని విడిచి) వలస పోయే (*హిజ్రత్* చేసే) వారు మరియు అల్లాహ్ మార్గంలో పాటుపడే వారు (*జిహాద్* చేసే వారు)[162] ఇలాంటి వారే! అల్లాహ్ కారుణ్యాన్ని ఆశిస్తున్నారు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత. (**5/8**)

اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَالَّذِيْنَ هَاجَرُوْا وَجٰهَدُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ ۙ اُولٰٓئِكَ يَرْجُوْنَ رَحْمَتَ اللّٰهِ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿218﴾

219. * (ఓ ప్రవక్తా!) వారు, మద్యపానాన్ని మరియు జూదాన్ని గురించి నిన్ను ప్రశ్నిస్తు న్నారు.[163] నీవు ఈ విధంగా సమాధాన మివ్వు: "ఈ రెండింటిలోనూ ఎంతో హాని (పాపం) ఉంది. వాటిలో ప్రజలకు కొన్నిలాభాలు కూడా ఉన్నాయి కాని వాటి హాని (పాపం) వాటి లాభాల కంటే ఎంతో అధికమైనది." మరియు వారిలా అడుగు

يَسْـَٔلُوْنَكَ عَنِ الْخَمْرِ وَالْمَيْسِرِ ؕ قُلْ فِيْهِمَآ اِثْمٌ كَبِيْرٌ وَّمَنَافِعُ لِلنَّاسِ ۫ وَاِثْمُهُمَآ اَكْبَرُ مِنْ نَّفْعِهِمَا ؕ وَيَسْـَٔلُوْنَكَ مَاذَا يُنْفِقُوْنَ ۬ؕ قُلِ الْعَفْوَ ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ تَتَفَكَّرُوْنَ ۙ﴿219﴾

---

162) **జిహాద్:** అంటే ఒక లక్ష్యాన్ని సాధించుటకు చేసే తీవ్ర ప్రయత్నము. దీనికి, strive, struggle, endeavour, to exert oneself గట్టిగా ప్రయత్నించు, పాటుపడు, శ్రమపడు, కృషిచేయు, పెనుగులాడు, ఎదుర్కొను, కష్టపడు, **పోరాడు** అనే అర్థాలున్నాయి. ఇంకా **చూ. 5 :54 వ్యాఖ్యానం-40, 22:78, వ్యా. 54.**

ఖిత్ల్: అంటే Kill చంపు, సంహరించు, హత్య చేయు. Fight యుద్ధము, జగడము, పోట్లాట, పోరాటం, కొట్లాట. చూ. 2:190-194, వ్యాఖ్యానం-136. 22:39, వ్యా. 27.

163) చూడండి, 4:43, 5:90-91. 'స. బు'ఖారీ, పుస్తకం 6, 'హ. నం. 383, 'స. బు'ఖారీ, పు. 7, 'హ. నం. 481, 483, 484.

తున్నారు: "మేము (అల్లాహ్ మార్గంలో) ఏమి ఖర్చుపెట్టాలి?" నీవు ఇలా సమాధానమివ్వు: "మీ (నిత్యావసరాలకు పోగా) మిగిలేది."[164] మీరు ఆలోచించటానికి, అల్లాహ్ ఈ విధంగా తన సూచనలను (ఆయాత్ లను) మీకు విశదీకరిస్తున్నాడు –

فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَيَسْـَٔلُوْنَكَ عَنِ
الْيَتٰمٰى ؕ قُلْ اِصْلَاحٌ لَّهُمْ خَيْرٌ ؕ وَاِنْ
تُخَالِطُوْهُمْ فَاِخْوَانُكُمْ ؕ وَاللّٰهُ يَعْلَمُ
الْمُفْسِدَ مِنَ الْمُصْلِحِ ؕ وَلَوْ شَآءَ
اللّٰهُ لَاَعْنَتَكُمْ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ
حَكِيْمٌ ﴿220﴾

220. ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ. మరియు అనాథులను గురించి వారు నిన్ను అడుగుతున్నారు. నీవు ఇలా సమాధాన మివ్వు: "వారి సంక్షేమానికి తోడ్పడటమే మేలైనది." మరియు మీరు వారితో కలిసి మెలిసి[165] ఉంటే (తప్పు లేదు), వారు మీ సోదరులే! మరియు చెరచే వాడెవడో, సవరించే వాడెవడో అల్లాహ్‌కు బాగా తెలుసు. మరియు అల్లాహ్ కోరితే మిమ్మల్ని కష్టపెట్టి ఉండేవాడు. నిశ్చయంగా అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَلَا تَنْكِحُوا الْمُشْرِكٰتِ حَتّٰى
يُؤْمِنَّ ؕ وَلَاَمَةٌ مُّؤْمِنَةٌ خَيْرٌ مِّنْ
مُّشْرِكَةٍ وَّلَوْ اَعْجَبَتْكُمْ ۚ وَلَا
تُنْكِحُوا الْمُشْرِكِيْنَ حَتّٰى يُؤْمِنُوْا ؕ
وَلَعَبْدٌ مُّؤْمِنٌ خَيْرٌ مِّنْ مُّشْرِكٍ

221. మరియు ముష్రిక్ స్త్రీలు, విశ్వసించనంత వరకు, మీరు వారిని వివాహమాడకండి, ముష్రిక్ స్త్రీ మీకు ఎంత నచ్చినా, ఆమెకంటే విశ్వాసురాలైన ఒక బానిస స్త్రీ ఎంతో మేలైనది.[166] మరియు ముష్రిక్ పురుషులు విశ్వసించనంత వరకు మీ స్త్రీలతో వారి వివాహం చేయించకండి.

---

164) అంటే తమ పోషణలో ఉన్నవారి అవసరాలను పూర్తిచేసిన తరువాత. ఉన్నదంతా ఖర్చుపెట్టి, తరువాత అవసరం పడితే ఇతరుల ముందు చేయి చాపవలసిన పరిస్థితి కూడా తెచ్చుకోరాదు.

165) *తు'ఖాలి'తూహుమ్:* వారితో కలిసి మెలిసి ఉండండి. అంటే ఆదాయాలు, ఖర్చులు, వ్యాపారం, మొదలైన వాటిలో కలిసి మెలిసి ఉంటే, ఫర్వా లేదు, కాని వారి సంపదలను కబళించుకోవటానికి ప్రయత్నించరాదు. వారి మేలును మీ మేలుగా పరిగణించాలి.

166) దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: "స్త్రీని వివాహమాడటానికి నాలుగు విషయాలను గమనించాలి. అవి: (i) ఆస్తిపాస్తులు, (ii) పుట్టు-పూర్వోత్తరాలు, వంశం, (iii) అందం-ఆకర్షణీయత మరియు (iv) ధర్మ పరాయణత." మీరు ధర్మ పరాయణురాలైన స్త్రీనే ఎంచుకోండి. ('స. బు'ఖారీ - *కితాబ్ అన్ని కా'హ్,* 'స.ముస్లిం - *కితాబ్ అర్ర'దా'అ*).

మరియు ముష్రిక్ పురుషుడు మీకు ఎంత నచ్చినా, అతడి కంటే విశ్వాసి అయిన ఒక బానిస ఎంతో మేలైనవాడు. ఇలాంటి వారు (ముష్రికీన్) మిమ్మల్ని అగ్ని వైపునకు ఆహ్వానిస్తున్నారు. కాని అల్లాహ్! తన అనుమతితో, మిమ్మల్ని స్వర్గం వైపునకు మరియు క్షమాభిక్ష పొందటానికి పిలుస్తున్నాడు. మరియు వారు గుణపాఠం నేర్చుకోవాలని – ఈ విధంగా ఆయన తన సూచనలను – ప్రజలకు స్పష్టంగా తెలుపు తున్నాడు.

وَلَوْ اَعْجَبَكُمْ ؕ اُولٰٓئِكَ يَدْعُوْنَ اِلَى النَّارِ ۖۚ وَاللّٰهُ يَدْعُوْٓا اِلَى الْجَنَّةِ وَالْمَغْفِرَةِ بِاِذْنِهٖ ۚ وَيُبَيِّنُ اٰيٰتِهٖ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿221﴾

222. మరియు వారు నిన్ను స్త్రీల రుతు కాలం గురించి అడుగుతున్నారు. నీవు వారికి ఇలా తెలుపు: "అదొక అపరిశుద్ధ (హాని కరమైన) స్థితి. కనుక రుతుకాలంలో స్త్రీలతో (సంభోగానికి) దూరంగా ఉండండి. [167] వారు పరిశుద్ధులు కానంత వరకు వారి వద్దకు పోకండి. వారు పరిశుద్ధులు అయిన తరువాత అల్లాహ్ ఆదేశించిన చోటు నుండి మీరు వారి వద్దకు పోవచ్చు." [168] నిశ్చయంగా అల్లాహ్ పశ్చాత్తాప పడేవారిని ప్రేమిస్తాడు మరియు పరిశుద్ధులుగా ఉండేవారిని ప్రేమిస్తాడు.

وَيَسْـَٔلُوْنَكَ عَنِ الْمَحِيْضِ ؕ قُلْ هُوَ اَذًى ۙ فَاعْتَزِلُوا النِّسَآءَ فِى الْمَحِيْضِ ۙ وَلَا تَقْرَبُوْهُنَّ حَتّٰى يَطْهُرْنَ ۚ فَاِذَا تَطَهَّرْنَ فَاْتُوْهُنَّ مِنْ حَيْثُ اَمَرَكُمُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ التَّوَّابِيْنَ وَيُحِبُّ الْمُتَطَهِّرِيْنَ ﴿222﴾

223. మీ భార్యలు మీకు పంటపొలాల వంటి వారు, కావున మీ పొలాలకు మీరు కోరిన

نِسَآؤُكُمْ حَرْثٌ لَّكُمْ ۖ فَاْتُوْا حَرْثَكُمْ اَنّٰى شِئْتُمْ ۫ وَقَدِّمُوْا

---

167) స్త్రీల రుతుకాలం: ప్రతి చంద్ర మాసంలో 4-5 రోజుల వరకు రక్తం ప్రసరించే కాలం. యూదులు మరియు ఇతర జాతులవారు రుతుకాలంలో స్త్రీలను వేరే గదులలో దూరంగా ఉంచేవారు. వారిని వంటింటిలోకి కూడా పోనిచ్చేవారు కాదు. కావున ఈ విషయం గురించి, *'స'హాబీలు* ప్రవక్త ('స'అ.స.) గారిని ప్రశ్నించగా, ఈ *ఆయత్* అవతరింపజేయబడింది. ఇందులో స్త్రీలతో రుతుకాలంలో సంభోగం మాత్రమే నిషేధించబడింది. వారు వంట చేయటం, ఒకే గదిలో భర్తతో కలిసి ఒకే మంచంపై పరుండటం నిషేధించబడలేదు.

168) అల్లాహ్ (సు.త.) ఆదేశించిన చోటునుండి అంటే సంతానం పుట్టే చోటునుండి మాత్రమే. ఇతర ఏ చోటు నుండి కూడా కాదు. దీనితో విశదమయ్యేది ఏమిటంటే, భార్యలో కూడా మల మార్గం ద్వారా సంభోగం చేయటం నిషిద్ధం (*'హరాం*).

لِاَنْفُسِكُمْ ۭ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا اَنَّكُمْ مُّلٰقُوْهُ ۭ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ﴿223﴾

విధంగా పోవచ్చు. [169] మరియు మీ స్వయం కొరకు (సత్కార్యాలు) చేసి పంపండి (మీకు మంచి సంతానం కొరకు ప్రార్థించండి). మరియు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు మీరు నిశ్చయంగా, ఆయనను కలుసుకోవలసి ఉందని తెలుసు కోండి. మరియు విశ్వాసులకు శుభవార్తలను వినిపించండి.

وَلَا تَجْعَلُوا اللّٰهَ عُرْضَةً لِّاَيْمَانِكُمْ اَنْ تَبَرُّوْا وَتَتَّقُوْا وَتُصْلِحُوْا بَيْنَ النَّاسِ ۭ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿224﴾

224. మరియు మీరు అల్లాహ్ (పేరుతో) చేసే ప్రమాణాలు మిమ్మల్ని సన్మార్గం నుండి, దైవభీతి నుండి మరియు ప్రజలలో శాంతి స్థాపించటం నుండి ఆటంకపరిచేవిగా కానివ్వకండి. [170] మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

لَا يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغْوِ فِيْٓ اَيْمَانِكُمْ وَلٰكِنْ يُّؤَاخِذُكُمْ بِمَا كَسَبَتْ قُلُوْبُكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ حَلِيْمٌ ﴿225﴾

225. మీరు అనాలోచితంగా చేసే ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని మీరు హృదయపూర్వకంగా చేసే ప్రమాణాలను గురించి ఆయన తప్పకుండా మిమ్మల్ని పట్టుకుంటాడు. మరియు అల్లాహ్ క్షమాశీలుడు సహనశీలుడు.[171]

---

169) ఇక్కడ పంటపొలం అంటే సంతానం ఇచ్చేవారు, ఏ విధంగానైతే పొలం నుండి ఫలం లభిస్తుందో అదేవిధంగా స్త్రీల నుండి సంతతి ఫలిస్తుంది. ఇక్కడ కూడా మీరు కోరిన పద్ధతిలో పంటపొలంలోకి మాత్రమే పోండి, కాని ఇతర చోట్ల నుండి పోకండి అంటే స్త్రీ మర్మాంగం నుండే సంభోగం చేయండి. ఇతర మార్గాల ద్వారా చేయకండి అని భావం. (ఇబ్నె-కసీ'ర్).

170) మీరు కోపంలో ఉన్నప్పుడు కూడా ఫలానా వ్యక్తికి **ఉపకారం చేయనని** అల్లాహుత'ఆలా పేరుతో ప్రమాణం చేయకండి. దీని కప్ఫారా 5:89 లో విశదీకరించబడింది. చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం 8, 'హదీస్' నం. 621.

171) 'హలీమున్, **అల్-'హలీము (33):** ***The All-Clement***, **సహనశీలుడు,** శాంత స్వభా వుడు. ఓర్పుగలవాడు, సౌమ్యుడు, విశాలహృదయుడు, శిక్షించటంలో తొందర పడనివాడు.

226. ఎవరైతే తమ భార్యలతో ('సంభో గించము,' అని) ప్రమాణం చేస్తారో, వారికి **నాలుగు** నెలల వ్యవధి ఉంది.[172] కాని వారు గనక మరలి వస్తే! నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لِلَّذِيْنَ يُؤْلُوْنَ مِنْ نِّسَآىِٕهِمْ تَرَبُّصُ اَرْبَعَةِ اَشْهُرٍ ۚ فَاِنْ فَآءُوْ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿226﴾

227. కాని వారు విడాకులకే నిర్ణయించు కుంటే! నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.[173]

وَاِنْ عَزَمُوا الطَّلَاقَ فَاِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ﴿227﴾

228. మరియు విడాకు లివ్వబడిన స్త్రీలు **మూడు రుతువుల** వరకు (మరొకనితో పెండ్లి చేసుకోకుండా) వేచి ఉండాలి.[174] మరియు వారు అల్లాహ్ యందు మరియు అంతిమ దినమునందు విశ్వాసమున్నవారే అయితే, అల్లాహ్ వారి గర్భాలలో సృష్టించిన దానిని దాచటం వారికి ధర్మసమ్మతం కాదు.[175] మరియు వారి భర్తలు దాంపత్య సంబంధాలను సరిదిద్దుకోవటానికి సిద్ధంగా

وَالْمُطَلَّقٰتُ يَتَرَبَّصْنَ بِاَنْفُسِهِنَّ ثَلٰثَةَ قُرُوْٓءٍ ؕ وَلَا يَحِلُّ لَهُنَّ اَنْ يَّكْتُمْنَ مَا خَلَقَ اللّٰهُ فِيْٓ اَرْحَامِهِنَّ اِنْ كُنَّ يُؤْمِنَّ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ؕ وَبُعُوْلَتُهُنَّ اَحَقُّ بِرَدِّهِنَّ فِيْ ذٰلِكَ اِنْ اَرَادُوْٓا

అర్-రషీదు (98): ***The Director to the Right Path,*** **సన్మార్గదర్శకుడు.** ఇవి అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు. చూడండి, 11:87.

172) **ఈలా:** అంటే శపథం. ఏ వ్యక్తి అయినా తన భార్యతో ఇన్ని నెలలు కలువనని శపథం చేసి ఆ గడువు పూర్తికాక ముందే ఆమెతో కలిస్తే కఫ్ఫారా చేయాలి. ఒకవేళ ఆ గడువు 4 నెలల కంటే ఎక్కువ ఉంటే – అతడు ఆమెను **4 నెలల** కంటే ఎక్కువ కాలం వ్రేలాడ నివ్వలేడు కావున – నాలుగు నెలల తరువాత ఆమెతో ఆదరంగా దాంపత్య జీవితం సాగించాలి. లేదా ఆదరంగా సాగనంపాలి, (ఇబ్నె-కసీ'ర్).

173) **నాలుగు నెలల** గడువు తరువాత పై విషయంలో విడాకులు దానంతట అవే పూర్తి కావు. ఆ వ్యక్తి ఆమెను స్వీకరించాలి, లేదా విడాకులివ్వాలి. లేనిచో న్యాయస్థానం వారికి విడాకులైనా ఇప్పించాలి, లేదా వారిరువురిని కలపాలి (ఇబ్నె-కసీ'ర్).

174) ఈ శాసనం గర్భవతి అయిన స్త్రీకి వర్తించదు. వారి వేచియుండే సమయం (*'ఇద్దత్*) కాన్పు వరకు ఉంటుంది. మరియు *నికా'హ్* తరువాత సంభోగం కాని స్త్రీకి కూడా వర్తించదు. ఆమెకు *'ఇద్దత్* గడువు ఉండదు. మరియు రుతుస్రావం ప్రారంభం కాని స్త్రీ మరియు రుతు స్రావం ఆగిన స్త్రీకి కూడా వర్తించదు. వారి గడువు **మూడు** మాసాలు, (ఇబ్నె-కసీ'ర్). చూ. 65:1-7. భర్త మరణించిన స్త్రీలు **నాలుగు మాసాల పది** రోజులు వేచి ఉండాలి (2:234).

175) ఇక్కడ గర్భం మరియు రుతుస్రావం రెండింటిని కూడా దాచవద్దని అర్థం.

إِصْلَاحًا ۚ وَلَهُنَّ مِثْلُ الَّذِىْ عَلَيْهِنَّ بِالْمَعْرُوْفِ ۖ وَلِلرِّجَالِ عَلَيْهِنَّ دَرَجَةٌ ۗ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿228﴾

ఉంటే! ఈ నిరీక్షణ కాలంలో వారిని తమ భార్యలుగా తిరిగి స్వీకరించే హక్కు వారికి ఉంది. మరియు వారికి (స్త్రీలకు) వారి (భర్తల)పై ధర్మ సమ్మతమైన హక్కు లున్నాయి, ఏ విధంగానైతే వారికి (భర్తలకు) వారిపై ఉన్నాయో. కాని పురుషులకు స్త్రీలపై (కర్తవ్య) ఆధిక్యత ఉంది.[176] మరియు అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

اَلطَّلَاقُ مَرَّتٰنِ ۖ فَاِمْسَاكٌۢ بِمَعْرُوْفٍ اَوْ تَسْرِيْحٌۢ بِاِحْسَانٍ ۗ وَلَا يَحِلُّ لَكُمْ اَنْ تَاْخُذُوْا مِمَّآ اٰتَيْتُمُوْهُنَّ شَيْـًٔا اِلَّآ اَنْ يَّخَافَآ اَلَّا يُقِيْمَا حُدُوْدَ اللّٰهِ ۗ فَاِنْ خِفْتُمْ اَلَّا يُقِيْمَا حُدُوْدَ اللّٰهِ ۙ فَلَا جُنَاحَ عَلَيْهِمَا فِيْمَا افْتَدَتْ بِهٖ ۗ تِلْكَ حُدُوْدُ اللّٰهِ فَلَا تَعْتَدُوْهَا ۚ وَمَنْ يَّتَعَدَّ حُدُوْدَ اللّٰهِ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿229﴾

229. విడాకులు రెండు సార్లే! ఆ తర్వాత (భార్యను) సహృదయంతో తమవద్ద ఉండ నివ్వాలి, లేదా ఆమెను మంచితనంతో సాగ నంపాలి.[177] మరియు సాగనంపేటప్పుడు మీరు వారికిచ్చిన వాటి నుండి ఏమైనా తిరిగి తీసుకోవడం ధర్మసమ్మతం కాదు. అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేము అనే భయం ఆ ఇద్దరికీ ఉంటే తప్ప! కాని అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేమనే భయం ఆ దంపతులకు ఉంటే స్త్రీ పరిహారమిచ్చి (విడాకులు / *'ఖులఅ'* తీసుకుంటే) అందులో వారికి ఎలాంటి దోషం లేదు.[178] ఇవి అల్లాహ్ విధించిన హద్దులు,

---

176) మగ వారికి ఉన్న ఆధిక్యత, వారి శారీరక బలం, వారికున్న *జిహాద్* అనుమతి, వారసత్వంలో ఆధిక్యత మరియు భార్యా-పిల్లలను మరియు కుటుంబం వారిని పోషించే బాధ్యత మొదలైనవి.

177) భర్త తన భార్యను *'ఇద్దత్* గడువు లోపల కేవలం **రెండుసార్లు** మాత్రమే తిరిగి స్వీకరించ వచ్చు. అంటే **మొదటిసారి ఇచ్చిన విడాకుల తరువాత మరియు రెండవసారి ఇచ్చిన విడాకుల తరువాత. మూడవ సారి విడాకులిచ్చిన తరువాత *'ఇద్దత్* గడువులోపల భార్యను తిరిగి స్వీకరించే అనుమతి లేదు.** *'అ'త్తలాఖు మర్రతాన్'* దీని అర్థం ఏమిటంటే **ఒకే సారి మూడు విడాకులు పూర్తికావు. అంటే ఒకే సమయంలో 'తలాఖ్ అని ఎన్నిసార్లు పలికినా అది ఒకే 'తలాఖ్గా పరిగణించబడాలి.** ఇది చాలామంది ధర్మవేత్తల అభిప్రాయం.

178) స్త్రీ విడాకులు కోరితే, సమంజసమైన కారణం చూపి, పరిహారమిచ్చి లేక మహ్ర్ వాపసు

కావున వీటిని అతిక్రమించకండి. మరియు ఎవరైతే అల్లాహ్ విధించిన హద్దులను అతిక్రమిస్తారో, వారే దుర్మార్గులు. 179

فَإِنْ طَلَّقَهَا فَلَا تَحِلُّ لَهُ مِنْۢ بَعْدُ حَتّٰى تَنْكِحَ زَوْجًا غَيْرَهٗ ۗ فَإِنْ طَلَّقَهَا فَلَا جُنَاحَ عَلَيْهِمَآ أَنْ يَّتَرَاجَعَآ إِنْ ظَنَّآ أَنْ يُّقِيمَا حُدُوْدَ اللّٰهِ ۗ وَتِلْكَ حُدُوْدُ اللّٰهِ يُبَيِّنُهَا لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿230﴾

230. ఒకవేళ అతడు (**మూడవ** సారి) విడాకు లిస్తే - ఆ తర్వాత ఆ స్త్రీ అతనికి ధర్మసమ్మతం కాదు - ఆమె వివాహం వేరే పురుషునితో జరిగితే తప్ప! ఒకవేళ అతడు (రెండవ భర్త) ఆమెకు విడాకులిస్తే! అప్పుడు ఉభయులూ (మొదటి భర్త, ఈ స్త్రీ) తాము అల్లాహ్ హద్దులకు లోబడి ఉండగలమని భావిస్తే వారు పునర్వివాహం చేసుకోవటంలో దోషం లేదు. మరియు ఇవి అల్లాహ్ నియమించిన హద్దులు. వీటిని ఆయన గ్రహించే వారికి స్పష్ట పరుస్తున్నాడు.

وَإِذَا طَلَّقْتُمُ النِّسَآءَ فَبَلَغْنَ أَجَلَهُنَّ فَأَمْسِكُوْهُنَّ بِمَعْرُوْفٍ أَوْ سَرِّحُوْهُنَّ بِمَعْرُوْفٍ ۪ وَلَا تُمْسِكُوْهُنَّ ضِرَارًا لِّتَعْتَدُوْا ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ فَقَدْ ظَلَمَ نَفْسَهٗ ۗ وَلَا تَتَّخِذُوْٓا اٰيٰتِ اللّٰهِ هُزُوًا ۚ وَّاذْكُرُوْا نِعْمَتَ اللّٰهِ عَلَيْكُمْ وَمَآ أَنْزَلَ عَلَيْكُمْ مِّنَ الْكِتٰبِ وَالْحِكْمَةِ يَعِظُكُمْ بِهٖ ۗ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا أَنَّ اللّٰهَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿231﴾

231. మరియు మీరు స్త్రీలకు విడాకులు ఇచ్చి నప్పుడు, వారి కొరకు నిర్ణయించబడిన గడువు (*'ఇద్దత్*) సమీపిస్తే వారిని సహృదయంతో మీ వద్ద ఉంచుకోండి, లేదా సహృదయంతో విడిచిపెట్టండి. కేవలం వారికి బాధ కలిగించే మరియు పీడించే ఉద్దేశ్యంతో వారిని ఉంచుకోకండి. మరియు ఆ విధంగా చేసేవాడు వాస్తవానికి తనకు తానే అన్యాయం చేసుకున్నట్లు. మరియు మీరు అల్లాహ్ ఆదేశాలను (*ఆయాత్* లను) పరిహాసంగా తీసుకోకండి. మరియు అల్లాహ్ మీకు చేసిన అనుగ్రహాన్ని మరియు మీపై అవతరింపజేసిన గ్రంథాన్ని మరియు వివేకాన్ని జ్ఞాపకం చేసుకోండి. ఆయన (అల్లాహ్) మీకు ఈ

ఇచ్చి, *'ఖుల'అ* తీసుకోవచ్చు. న్యాయస్థానం ఈ విషయంలో ఆమెకు తోడ్పడుతుంది. పురుషుడు అంగీకరించని పక్షంలో న్యాయాధికారి స్త్రీ చూపిన కారణాలతో ఏకీభవిస్తే, వారి వివాహబంధాన్ని రద్దుచేయవచ్చు (అబూ-దావూద్, తిర్మిజీ', నసాయీ' *ఫ'త్హ్ అల్-ఖదీర్*).

179) 'స. బు'ఖారీ, పుస్తకం 7, 'హదీస్' నం. 197.

విధంగా బోధిస్తున్నాడు. మరియు అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి మరియు నిశ్చయంగా, అల్లాహ్‌కు ప్రతి విషయం గురించి బాగా తెలుసని తెలుసుకోండి.

وَاِذَا طَلَّقْتُمُ النِّسَآءَ فَبَلَغْنَ اَجَلَهُنَّ فَلَا تَعْضُلُوْهُنَّ اَنْ يَّنْكِحْنَ اَزْوَاجَهُنَّ اِذَا تَرَاضَوْا بَيْنَهُمْ بِالْمَعْرُوْفِ ؕ ذٰلِكَ يُوْعَظُ بِهٖ مَنْ كَانَ مِنْكُمْ يُؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ؕ ذٰلِكُمْ اَزْكٰى لَكُمْ وَاَطْهَرُ ؕ وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿232﴾

232. మరియు మీరు మీ స్త్రీలకు (మొదటి సారి లేక రెండవ సారి) విడాకులిస్తే, వారు తమ నిరీక్షణా వ్యవధిని ('ఇద్దత్‌ను) పూర్తి చేసిన తరువాత, తమ (మొదటి) భర్తలను ధర్మ సమ్మతంగా పరస్పర అంగీకారంతో వివాహం చేసుకోదలిస్తే, మీరు వారిని ఆటంకపరచకండి. మీలో ఎవరికి అల్లాహ్ యందు మరియు అంతిమ దినమునందు విశ్వాసముందో, వారికి ఈ బోధన చేయబడుతోంది. ఇది మీకు నిష్కళంకమైనది మరియు నిర్మలమైనది. మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు ఏమీ తెలియదు. **(3/4)**

وَالْوَالِدٰتُ يُرْضِعْنَ اَوْلَادَهُنَّ حَوْلَيْنِ كَامِلَيْنِ لِمَنْ اَرَادَ اَنْ يُّتِمَّ الرَّضَاعَةَ ؕ وَعَلَى الْمَوْلُوْدِ لَهٗ رِزْقُهُنَّ وَكِسْوَتُهُنَّ بِالْمَعْرُوْفِ ؕ لَا تُكَلَّفُ نَفْسٌ اِلَّا وُسْعَهَا ۚ لَا تُضَآرَّ وَالِدَةٌ ۢبِوَلَدِهَا وَلَا مَوْلُوْدٌ لَّهٗ بِوَلَدِهٖ ۚ وَعَلَى الْوَارِثِ مِثْلُ ذٰلِكَ ۚ فَاِنْ اَرَادَا فِصَالًا عَنْ تَرَاضٍ مِّنْهُمَا وَتَشَاوُرٍ فَلَا جُنَاحَ عَلَيْهِمَا ؕ وَاِنْ اَرَدْتُّمْ اَنْ تَسْتَرْضِعُوْٓا اَوْلَادَكُمْ فَلَا جُنَاحَ

233. * (విడాకుల తరువాత) పూర్తి రెండు సంవత్సరాల పాల గడువు పూర్తిచేయవలెనని (తల్లి-దండ్రులు) కోరినట్లయితే, తల్లులు తమ పిల్లలకు పాలివ్వాలి. బిడ్డ తండ్రిపై, వారికి తగు రీతిగా భోజనం మరియు వస్త్రాలిచ్చి పోషించవలసిన బాధ్యత ఉంటుంది. శక్తికి మించిన భారం ఏ వ్యక్తిపై కూడా మోపబడదు. తల్లిని తన బిడ్డ వలన కష్టాలకు గురి చేయకూడదు. మరియు తండ్రిని కూడా తన బిడ్డవలన (కష్టాలకు గురి చేయకూడదు). మరియు (పాలిచ్చే తల్లిని పోషించే బాధ్యత తండ్రిపై ఉన్నట్లు తండ్రి చనిపోతే) అతని వారసులపై కూడా ఉంటుంది. మరియు (తల్లి-దండ్రులు) ఇరువురు సంప్రదించుకొని పరస్పర అంగీకారంతో (రెండు సంవత్సరాలు పూర్తికాక ముందే) బిడ్డచేత

عَلَيْكُمْ اِذَا سَلَّمْتُمْ مَّآ اٰتَيْتُمْ
بِالْمَعْرُوْفِ ۗ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا
اَنَّ اللّٰهَ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿233﴾

పాలు విడిపిస్తే, వారిరువురికి ఎలాంటి దోషంలేదు. మరియు మీరు మీ బిడ్డలకు వేరే స్త్రీ ద్వారా పాలు ఇప్పించే ఏర్పాటు చేయదలిస్తే, మీపై ఎలాంటి దోషంలేదు. కాని మీరు ఆమెకు (తల్లికి) ఇవ్వ వలసింది ధర్మసమ్మతంగా చెల్లించాలి. అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి. మరియు మీరు చేసేదంతా నిశ్చయంగా, అల్లాహ్ చూస్తున్నాడని తెలుసుకోండి.

وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ مِنْكُمْ وَيَذَرُوْنَ
اَزْوَاجًا يَّتَرَبَّصْنَ بِاَنْفُسِهِنَّ اَرْبَعَةَ
اَشْهُرٍ وَّعَشْرًا ۚ فَاِذَا بَلَغْنَ اَجَلَهُنَّ
فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا فَعَلْنَ
فِيْٓ اَنْفُسِهِنَّ بِالْمَعْرُوْفِ ۗ وَاللّٰهُ
بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿234﴾

234. మరియు మీలో ఎవరైనా మరణించి, భార్యలను వదలి పోయినట్లైతే! (అలాంటి విధవలు) **నాలుగు** నెలల **పది** రోజులు (రెండవ పెండ్లి చేసుకోకుండా) వేచి ఉండాలి.[180] వారి గడువు పూర్తి అయిన తరువాత వారు తమకు ఉచితమైనది, ధర్మ సమ్మతంగా చేసుకుంటే మీపై దోషంలేదు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا
عَرَّضْتُمْ بِهٖ مِنْ خِطْبَةِ النِّسَآءِ اَوْ
اَكْنَنْتُمْ فِيْٓ اَنْفُسِكُمْ ۗ عَلِمَ
اللّٰهُ اَنَّكُمْ سَتَذْكُرُوْنَهُنَّ
وَلٰكِنْ لَّا تُوَاعِدُوْهُنَّ سِرًّا اِلَّآ
اَنْ تَقُوْلُوْا قَوْلًا مَّعْرُوْفًا ۗ وَلَا
تَعْزِمُوْا عُقْدَةَ النِّكَاحِ حَتّٰى يَبْلُغَ
الْكِتٰبُ اَجَلَهٗ ۗ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ

235. మరియు మీరు (వితంతువు లేక విడాకులు పొందిన స్త్రీలతో) వివాహం చేసుకో వాలనే సంకల్పాన్ని (వారి నిరీక్షణా కాలంలో) సూచన ప్రాయంగా తెలిపినా లేక దానిని మీ మనస్సులలో గోప్యంగా ఉంచినా మీపై దోషంలేదు. మీరు వారితో (వివాహమాడటం గురించి) ఆలోచిస్తున్నారని అల్లాహ్‌కు తెలుసు, కానీ వారితో రహస్యంగా ఎలాంటి ఒప్పందం చేసుకోకండి. అయితే మీ రేదైనా మాట్లాడదలచుకుంటే, ధర్మసమ్మతమైన రీతిలో మాట్లాడుకోండి. మరియు నిరీక్షణా వ్యవధి పూర్తయ్యేంత వరకు వివాహ

---

180) ఈ 'ఇద్దత్ గడువు ప్రతి స్త్రీకి వర్తిస్తుంది. సంభోగం కాని స్త్రీ అయినా లేక ముసలిది అయినా సరే! కాని గర్భవతి అయిన స్త్రీ మాత్రం కాన్పువరకు వేచి ఉండాలి, (65:4). ఈ గడువు కాలంలో వారు తమ మృత భర్త ఇంటిలోనే ఉండాలి. (ఇబ్నె-కసీ'ర్).

يَعۡلَمُ مَا فِيٓ اَنۡفُسِكُمۡ فَاحۡذَرُوۡهُ ۚ وَاعۡلَمُوۡٓا اَنَّ اللّٰهَ غَفُوۡرٌ حَلِيۡمٌ ﴿235﴾

ఒప్పందం నిశ్చయం చేయకండి. నిశ్చయంగా, మీ మనస్సులలో ఉన్నదంతా అల్లాహ్‌కు తెలుసని తెలుసుకొని, ఆయనకు భయపడండి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, సహనశీలుడు (శాంత స్వభావుడు) అని తెలుసుకోండి.

لَا جُنَاحَ عَلَيۡكُمۡ اِنۡ طَلَّقۡتُمُ النِّسَآءَ مَا لَمۡ تَمَسُّوۡهُنَّ اَوۡ تَفۡرِضُوۡا لَهُنَّ فَرِيۡضَةً ۖۚ وَّمَتِّعُوۡهُنَّ عَلَى الۡمُوۡسِعِ قَدَرُهٗ وَعَلَى الۡمُقۡتِرِ قَدَرُهٗ ۚ مَتَاعًاۢ بِالۡمَعۡرُوۡفِ ۚ حَقًّا عَلَى الۡمُحۡسِنِيۡنَ ﴿236﴾

236. మీరు మీ స్త్రీలను ముట్టుకోక ముందే, లేక వారి వధుకట్నం (మహ్ర్) నిర్ణయం కాక పూర్వమే, వారికి విడాకులిస్తే, అది పాపం కాదు. మరియు వారికి కొంత పారితోషికంగా తప్పకుండా ఇవ్వండి. మరియు ధనవంతుడు తన శక్తి మేరకు, పేదవాడు తన స్థితిని బట్టి ధర్మసమ్మతమైన విధంగా పారితోషికం ఇవ్వాలి. ఇది సజ్జనులైన వారి విద్యుక్త ధర్మం.

وَاِنۡ طَلَّقۡتُمُوۡهُنَّ مِنۡ قَبۡلِ اَنۡ تَمَسُّوۡهُنَّ وَقَدۡ فَرَضۡتُمۡ لَهُنَّ فَرِيۡضَةً فَنِصۡفُ مَا فَرَضۡتُمۡ اِلَّآ اَنۡ يَّعۡفُوۡنَ اَوۡ يَعۡفُوَا الَّذِىۡ بِيَدِهٖ عُقۡدَةُ النِّكَاحِ ؕ وَاَنۡ تَعۡفُوۡٓا اَقۡرَبُ لِلتَّقۡوٰى ؕ وَلَا تَنۡسَوُا الۡفَضۡلَ بَيۡنَكُمۡ ؕ اِنَّ اللّٰهَ بِمَا تَعۡمَلُوۡنَ بَصِيۡرٌ ﴿237﴾

237. మరియు మీరు తాకక పూర్వమే మీ స్త్రీలకు విడాకులిస్తే మరియు వాస్తవానికి అప్పటికే వారి వధుకట్నం (మహ్ర్) నిర్ణయించబడి ఉంటే, సగం మహ్ర్ చెల్లించండి, కానీ స్త్రీ క్షమించి విడిచిపెడితే, లేదా వివాహ సంబంధ అధికారం ఎవని చేతిలో ఉందో అతడు (భర్త) గానీ క్షమించి విడిచిపెట్టగోరితే తప్పు! [181] మరియు క్షమించటమే దైవభీతికి సన్నిహితమైనది. మరియు మీరు పరస్పర వ్యవహారాలలో ఔదార్యం చూపటం మరచి పోవద్దు. నిశ్చయంగా, అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

---

181) అంటే భర్త, ఎందుకంటే వివాహబంధాన్ని త్రెంచటం అతని అధికారంలో ఉంది. కావున అతడు స్త్రీకి మహ్ర్ చెల్లించి ఉంటే, ఆమెను తాకక పూర్వమే విడాకులిస్తే అందులో నుండి ధర్మ సమ్మతంగా సగం తీసుకోవచ్చు, లేదా పూర్తిగా విడిచిపెట్టవచ్చు.

238. మీరు మీ *నమా'జులను* కాపాడుకోండి మరియు (ముఖ్యంగా) మధ్య *నమా'జ్‌ను* [182] మరియు అల్లాహ్ సన్నిధానంలో వినయ-విధేయతలతో నిలబడండి.

حَافِظُوْا عَلَى الصَّلَوٰتِ وَالصَّلٰوةِ الْوُسْطٰى ۗ وَقُوْمُوْا لِلّٰهِ قٰنِتِيْنَ ﴿238﴾

239. మీరు ప్రమాద స్థితిలో ఉన్నప్పుడు నడుస్తూ గానీ, స్వారీచేస్తూ గానీ, *నమా'జ్* చేయవచ్చు. [183] కాని మీకు శాంతి-భద్రతలు లభించి నప్పుడు, ఆయన మీకు నేర్పినట్లు అల్లాహ్‌ను స్మరించండి. ఎందుకంటే ఈ పద్ధతి ఇంతకు పూర్వం మీకు తెలియదు.

فَاِنْ خِفْتُمْ فَرِجَالًا اَوْ رُكْبَانًا ۚ فَاِذَآ اَمِنْتُمْ فَاذْكُرُوا اللّٰهَ كَمَا عَلَّمَكُمْ مَّا لَمْ تَكُوْنُوْا تَعْلَمُوْنَ ﴿239﴾

240. మరియు మీలో మరణించిన వారు భార్యలను వదలిపోతే, వారు తమ భార్యలకు ఒక సంవత్సరపు భరణపు ఖర్చులు ఇవ్వాలనీ, వారిని ఇంటి నుండి వెళ్ళగొట్ట వద్దనీ వీలునామా వ్రాయాలి. [184] కానీ వారు తమంతటతామే వెళ్ళిపోయి, తమ విషయంలో ధర్మసమ్మతంగా ఏమి చేసినా మీపై పాపం లేదు. మరియు అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ مِنْكُمْ وَيَذَرُوْنَ اَزْوَاجًا ۚۖ وَّصِيَّةً لِّاَزْوَاجِهِمْ مَّتَاعًا اِلَى الْحَوْلِ غَيْرَ اِخْرَاجٍ ۚ فَاِنْ خَرَجْنَ فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْ مَا فَعَلْنَ فِيْٓ اَنْفُسِهِنَّ مِنْ مَّعْرُوْفٍ ۗ وَاللّٰهُ عَزِيْزٌ حَكِيْمٌ ﴿240﴾

241. మరియు విడాకులివ్వబడిన స్త్రీలకు సముచిత మేలు చేయటం భావ్యం. ఇది దైవభీతి గలవారిపై విధిగా చేయబడింది.

وَلِلْمُطَلَّقٰتِ مَتَاعٌۢ بِالْمَعْرُوْفِ ۗ حَقًّا عَلَى الْمُتَّقِيْنَ ﴿241﴾

242. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను (*ఆయాత్ లను*) మీకు స్పష్టంగా తెలుపుతున్నాడు. మీరు అర్థం చేసుకొని బుద్ధిగా మసలుకోవాలని! (**7/8**)

كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿242﴾

---

182) అంటే *'అ'స్ర్ నమా'జ్*, దైవప్రవక్త ('స'అ.స.) కందక యుద్ధ దినమున *'అ'స్ర్ నమా'జ్* ను మధ్య *నమా'జ్‌గా* పేర్కొన్నారు. 'స. బు'ఖారీ, పుస్తకం 1, 'హదీస్' నం. 527, 528.

183) చూడండి, 'స. బు'ఖారీ, పుస్తకం 5, 'హదీస్' నం. 451. అంటే శత్రు భయం ఉంటే.

184) భర్త మరణిస్తే *'ఇద్దత్* గడువు **4 నెలల 10 రోజులు**. చూడండి. 4:12వ ఆయత్‌లో భర్త ఆస్తిలో భార్యకు విధిగా భాగం నిర్ణయించబడి ఉంది. కాబట్టి వీలునామా వ్రాసే అవసరం లేదు.

243. * ఏమీ? మృత్యుభయంతో, వేల సంఖ్యలో ప్రజలు తమ ఇండ్లను వదలి పోయింది నీకు తెలియదా? అప్పుడు అల్లాహ్ వారితో: "మరణించండి!" అని అన్నాడు కాని, తరువాత వారిని బ్రతికించాడు. [185] నిశ్చయంగా, అల్లాహ్ మానవుల పట్ల అత్యంత అనుగ్రహం గలవాడు, కాని చాలామంది కృతజ్ఞతలు చూపరు.

اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ خَرَجُوْا مِنْ دِيَارِهِمْ وَهُمْ اُلُوْفٌ حَذَرَ الْمَوْتِ فَقَالَ لَهُمُ اللّٰهُ مُوْتُوْا ثُمَّ اَحْيَاهُمْ ؕ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُوْنَ ﴿٢٤٣﴾

244. మరియు మీరు అల్లాహ్ మార్గంలో పోరాడండి మరియు నిశ్చయంగా, అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు, అని తెలుసుకోండి.

وَقَاتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ﴿٢٤٤﴾

245. అల్లాహ్‌కు మంచి రుణం ఇచ్చేవాడు, మీలో ఎవడు? [186] ఎందుకంటే ఆయన దానిని ఎన్నో రెట్లు అధికంచేసి తిరిగి ఇస్తాడు. అల్లాహ్ మాత్రమే (సంపదలను) తగ్గించే వాడూ మరియు హెచ్చించే వాడూను మరియు మీరంతా ఆయన వైపునకే మరలి పోవలసి ఉంది.

مَنْ ذَا الَّذِىْ يُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهٗ لَهٗٓ اَضْعَافًا كَثِيْرَةً ؕ وَاللّٰهُ يَقْبِضُ وَيَبْصُۜطُ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٢٤٥﴾

246. ఏమీ? మూసా (నిర్యాణం) తరువాత ఇస్రాయీ'లు సంతతి నాయకులు, తమ ఒక ప్రవక్తతో: "నీవు మా కొరకు ఒక **రాజును** నియమించు, మేము అల్లాహ్ మార్గంలో యుద్ధం చేస్తాము." అని పలికిన సంగతి నీకు తెలియదా? [187] దానికి అతను: "ఒకవేళ

اَلَمْ تَرَ اِلَى الْمَلَاِ مِنْۢ بَنِىْٓ اِسْرَآءِيْلَ مِنْۢ بَعْدِ مُوْسٰى ۘ اِذْ قَالُوْا لِنَبِىٍّ لَّهُمُ ابْعَثْ لَنَا مَلِكًا نُّقَاتِلْ فِىْ سَبِيْلِ اللّٰهِ ؕ قَالَ هَلْ عَسَيْتُمْ اِنْ

---

185) ఇది ఒక ప్రాచీన సమాజపు కథ, దీనిని గురించి ఏ *'హదీస్'* లేదు. కొందరు దీనిని *ఇస్రాయీ'ల్* సంతతి వారిలోని ఒక ప్రవక్త కాలపు కథ, కావచ్చని అంటారు. బహుశా, **హిజ్కీల్** ('అ.స.) కాలపు విషయమై ఉండవచ్చు.

186) అంటే అల్లాహ్ (సు.త.) మార్గంలో మరియు *జిహాద్* కొరకు ధనాన్ని ఖర్చుచేయడం.

187) ఇక్కడ ప్రవక్త ఉండగా; *బనీ-ఇస్రాయీ'ల్* వారు, తమ ప్రవక్త సామ్యూల్ (అ.స.) తో: "మాకొక రాజును నియమించు." అని అడగటం, అల్లాహుత'ఆలాకు అంగీకారమైనదే కాబట్టి ఖుర్ఆన్‌లో పేర్కొనబడింది. కాని అట్టి రాజు దైవభీతి గలవాడు, న్యాయవంతుడు అయితే, అది ధర్మసమ్మతమే కాక, వాంఛనీయం కూడాను. చూడండి, 5:20.

كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ اَلَّا تُقَاتِلُوْا ؕ قَالُوْا وَمَا لَنَآ اَلَّا نُقَاتِلَ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَدْ اُخْرِجْنَا مِنْ دِيَارِنَا وَاَبْنَآئِنَا ؕ فَلَمَّا كُتِبَ عَلَيْهِمُ الْقِتَالُ تَوَلَّوْا اِلَّا قَلِيْلًا مِّنْهُمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ﴿246﴾

యుద్ధం చేయమని ఆదేశిస్తే, మీరు యుద్ధం చేయటానికి నిరాకరించరు కదా?" అని అన్నాడు. దానికి వారు: "మేము మా ఇండ్ల నుండి మరియు మా సంతానం నుండి దూరం చేయబడ్డాము కదా! అలాంటప్పుడు మేము అల్లాహ్ మార్గంలో ఎందుకు యుద్ధం చేయము?" అని జవాబిచ్చారు. కాని యుద్ధం చేయండని ఆజ్ఞాపించగానే, వారిలో కొందరు తప్ప, అందరూ వెన్నుచూపారు. మరియు అల్లాహ్‌కు ఈ దుర్మార్గుల గురించి బాగా తెలుసు.

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اللّٰهَ قَدْ بَعَثَ لَكُمْ طَالُوْتَ مَلِكًا ؕ قَالُوْٓا اَنّٰى يَكُوْنُ لَهُ الْمُلْكُ عَلَيْنَا وَنَحْنُ اَحَقُّ بِالْمُلْكِ مِنْهُ وَلَمْ يُؤْتَ سَعَةً مِّنَ الْمَالِ ؕ قَالَ اِنَّ اللّٰهَ اصْطَفٰىهُ عَلَيْكُمْ وَزَادَهٗ بَسْطَةً فِى الْعِلْمِ وَالْجِسْمِ ؕ وَاللّٰهُ يُؤْتِىْ مُلْكَهٗ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿247﴾

247. మరియు వారి ప్రవక్త **(సామ్యూల్)** వారితో: "నిశ్చయంగా, అల్లాహ్ మీ కొరకు *'తాలూత్‌ను* **(సౌల్‌ను) రాజుగా** నియమించాడు." అని అన్నాడు. దానికి వారు అన్నారు: "మాపై రాజ్యం చేసే హక్కు అతనికి ఎలా సంక్రమిస్తుంది? వాస్తవానికి, రాజ్యం చేసే హక్కు, అతని కంటే ఎక్కువ, మాకే ఉంది. మరియు అతను అత్యధిక ధన సంపత్తు లున్నవాడునూ కాడు." (దానికి వారి ప్రవక్త) అన్నాడు: "నిశ్చయంగా, అల్లాహ్ మీపై అతనిని ఎన్నుకొని అతనికి బుద్ధి బలాన్ని, శారీరక బలాన్ని సమృద్ధిగా ప్రసాదించాడు. మరియు అల్లాహ్ తాను కోరిన వారికి తన రాజ్యాన్ని ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ విశాలసంపన్నుడు,[188] సర్వజ్ఞుడు."

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اٰيَةَ مُلْكِهٖٓ اَنْ يَّاْتِيَكُمُ التَّابُوْتُ فِيْهِ سَكِيْنَةٌ مِّنْ رَّبِّكُمْ وَبَقِيَّةٌ مِّمَّا تَرَكَ اٰلُ

248. మరియు వారితో వారి ప్రవక్త (సామ్యూల్) ఇలా అన్నాడు: "నిశ్చయంగా, అతని ఆధిపత్యానికి లక్షణం ఏమిటంటే, అతని ప్రభుత్వ కాలంలో ఆ పెట్టె **(తాబూత్)** మీకు తిరిగి లభిస్తుంది. అందులో మీకు మీ

---

188) చూడండి 2:115, వ్యాఖ్యానం-73.

مُوْسٰى وَاٰلُ هٰرُوْنَ تَحْمِلُهُ
الْمَلٰٓئِكَةُ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ
اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۟﴿248﴾

ప్రభువు తరఫు నుండి, మనశ్శాంతి లభిస్తుంది. మరియు అందులో మూసా సంతతి వారు మరియు హారూన్ సంతతి వారు వదలి వెళ్ళిన పవిత్ర అవశేషాలు, దైవదూతల ద్వారా, మీకు లభిస్తాయి. మీరు విశ్వసించిన వారే అయితే! నిశ్చయంగా, ఇందులో మీకు ఒక గొప్ప సూచన ఉంది."

فَلَمَّا فَصَلَ طَالُوْتُ بِالْجُنُوْدِ ۙ قَالَ
اِنَّ اللّٰهَ مُبْتَلِيْكُمْ بِنَهَرٍ ۚ فَمَنْ
شَرِبَ مِنْهُ فَلَيْسَ مِنِّيْ ۚ وَمَنْ لَّمْ
يَطْعَمْهُ فَاِنَّهٗ مِنِّيْٓ اِلَّا مَنِ اغْتَرَفَ
غُرْفَةً ۢ بِيَدِهٖ ۚ فَشَرِبُوْا مِنْهُ اِلَّا
قَلِيْلًا مِّنْهُمْ ؕ فَلَمَّا جَاوَزَهٗ هُوَ
وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ ۙ قَالُوْا لَا طَاقَةَ
لَنَا الْيَوْمَ بِجَالُوْتَ وَجُنُوْدِهٖ ؕ قَالَ
الَّذِيْنَ يَظُنُّوْنَ اَنَّهُمْ مُّلٰقُوا اللّٰهِ ۙ
كَمْ مِّنْ فِئَةٍ قَلِيْلَةٍ غَلَبَتْ فِئَةً
كَثِيْرَةًۢ بِاِذْنِ اللّٰهِ ؕ وَاللّٰهُ مَعَ
الصّٰبِرِيْنَ ﴿249﴾

249. ఆ పిదప *'తాలూత్* (సౌల్) తన సైన్యంతో బయలుదేరుతూ అన్నాడు: "నిశ్చయంగా, అల్లాహ్ ఒక నది [189] ద్వారా మిమ్మల్ని పరీక్షించబోతున్నాడు. దాని నుండి నీరు త్రాగిన వాడు నా వాడు కాడు. మరియు నది నీటిని రుచి చూడని వాడు నిశ్చయంగా నావాడు, కాని చేతితో గుక్కెడు త్రాగితే ఫర్వాలేదు." అయితే వారిలో కొందరు తప్ప అందరూ దాని నుండి (కడుపు నిండా నీరు) త్రాగారు. అతను మరియు అతని వెంట విశ్వాసులు ఆ నదిని దాటిన తరువాత వారన్నారు: *"జాలూత్‌తో* మరియు అతని సైన్యంతో పోరాడే శక్తి ఈరోజు మాలో లేదు." (కానీ ఒక రోజున) అల్లాహ్‌ను కలవడం తప్పదని భావించిన వారన్నారు: "అల్లాహ్ అనుమతితో, ఒక చిన్న వర్గం ఒక పెద్ద వర్గాన్ని జయించటం ఎన్నో సార్లు జరిగింది. మరియు అల్లాహ్ సహనం గల వారితోనే ఉంటాడు."

وَلَمَّا بَرَزُوْا لِجَالُوْتَ وَجُنُوْدِهٖ قَالُوْا
رَبَّنَآ اَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَّثَبِّتْ

250. *జాలూత్* (గోలియత్) మరియు అతని సైన్యాన్ని ఎదుర్కోవటానికి బయలు దేరి, వారు: "ఓ మా ప్రభూ! మాకు సహన-

---

189) ఈ నది జోర్డాన్ మరియు ఫల'స్తీన్‌ల మధ్య ఉంది.

اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ﴿٢٥٠﴾

స్థైర్యాలను ప్రసాదించు, మా కాళ్ళకు నిలకడను ఇవ్వు. మరియు సత్య తిరస్కారులకు విరుద్ధంగా (పోరాడటానికి) మాకు సహాయపడు." అని ప్రార్థించారు.

فَهَزَمُوْهُمْ بِاِذْنِ اللّٰهِ ۙ وَقَتَلَ دَاوٗدُ جَالُوْتَ وَاٰتٰىهُ اللّٰهُ الْمُلْكَ وَالْحِكْمَةَ وَعَلَّمَهٗ مِمَّا يَشَآءُ ؕ وَلَوْلَا دَفْعُ اللّٰهِ النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ لَّفَسَدَتِ الْاَرْضُ وَلٰكِنَّ اللّٰهَ ذُوْ فَضْلٍ عَلَى الْعٰلَمِيْنَ ﴿٢٥١﴾

251. ఆ తరువాత వారు, అల్లాహ్ అనుమతితో వారిని (సత్య-తిరస్కారులను) ఓడించారు, మరియు **దావూద్**, జాలూతును సంహరించాడు.[190] మరియు అల్లాహ్ అతనికి (దావూద్‌కు) రాజ్యాధికారం మరియు వివేచనను ప్రసాదించి, తాను కోరిన విషయాలను అతనికి బోధించాడు. ఈ విధంగా అల్లాహ్ ప్రజలను, ఒకరి నుండి మరొకరిని కాపాడకపోతే, భూమిలో కల్లోలం వ్యాపించి ఉండేది, కానీ అల్లాహ్ సమస్త లోకాల మీద ఎంతో దయానుగ్రహం గలవాడు.[191]

تِلْكَ اٰيٰتُ اللّٰهِ نَتْلُوْهَا عَلَيْكَ بِالْحَقِّ ؕ وَاِنَّكَ لَمِنَ الْمُرْسَلِيْنَ ﴿٢٥٢﴾

252. ఇవన్నీ అల్లాహ్ సందేశాలు వాటిని మేము నీకు సత్యబద్ధంగా వినిపిస్తున్నాము. మరియు (ఓ ము'హమ్మద్!) నిశ్చయంగా, నీవు (మా) సందేశ హరులలో ఒకడవు. [192]

----

190) **దావూద్** ('అ.స.) **'తాలూత్** సైన్యంలో ఒక సిపాయి. అతను **జాలూత్‌**ను సంహరించారు.

191) ఇందులో అల్లాహ్ (సు.త.) యొక్క ఒక సంప్రదాయం (సున్నత్) ఉన్నది. ఆయన మానవులలోని ఒక వర్గం ద్వారా, అధికారం మరియు దుర్మార్గం మీద ఉన్న, మరొక వర్గాన్ని అంతమొందిస్తాడు. చూడండి, 22:38-40.

192) చూడండి. 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం 1, 'హదీస్' 331; , 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం 4, 'హదీస్' నం. 735.